

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
శుక్రవారం | 19 డిసెంబర్ 2025
పేజీలు 8


# అందరి వాక్కు జిల్లా కేంద్రం

# మా హక్కు

**రాజంపేటలో హోరెత్తుతున్న జిల్లా కేంద్రం అంశం**

**నేడు భారీ ర్యాలీ -ఏకమవుతున్న పల్లెలు పట్టణాలు**

**న్యాయమైన డిమాండ్ సాధన కోసం దీక్షలు ధర్నాలు**

**-మరోసారి దగాపడమంటున్నా ప్రజలు**

రాజంపేట

రైల్వే కోడూరు ప్రాంతంలో ఇప్పుడు ఎక్కడ చూసినా అందరి నోటిలో ఒకటే వాక్కు అదే జిల్లా కేంద్రం మా హక్కు అంటూ నినాదాలు ధర్నాలు దీక్షలు చేస్తూ చిన్నా, పెద్ద, విద్యార్థి, ఉపాధ్యాయ, నాయక ఇలా ఒకటేమిటి అన్ని వ్యవస్థలు, అన్నివర్గాలు, అన్ని ప్రాంతాలు,పల్లె, పట్టణం అనే తేడా లేకుండా జిల్లా కేంద్రం అంశం హోరెత్తుతోంది. ఇన్నాళ్లు తమ న్యాయమైన డిమాండ్ ను అడుగుతూనే ఇకపై ప్రభుత్వాలు దిగి వచ్చేలా ఉద్యమం చేయాలని నిర్ణయం తీసుకోవడంతో తొలి అడుగుగా శుక్రవారం భారీ ర్యాలీ తలపెట్టి ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి తెలియజేసేలా రంగం సిద్ధం చేశారు.

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్‌బీ గత ప్రభుత్వ నిర్ణయం అప్పట్లో రాజంపేటకు తీవ్ర అన్యాయం చేసింది. అయితే ఎన్నికల సమయంలో కూటమి అధినేతలు రాజంపేటకు జిల్లా కేంద్ర హోదా ఇస్తామని ప్రకటించడంతో వారు తప్పు చేశారు మీరు సరిదిద్దుతారని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మదనపల్లెకు ఇచ్చిన మాట ప్రకారం మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తూ అక్కడ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారు. అయితే అదే స్ఫూర్తితో అన్ని హక్కులు, సౌకర్యాలు ఉన్న రాజంపేటను కూడా ఇచ్చిన మాట ప్రకారం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గ వాసులు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు. గత కొద్దిరోజులుగా రాజంపేట తో పాటు అన్ని మండలాలు, రైల్వే కోడూరు నియోజకవర్గం లోని అన్ని మండలాలలో రాజంపేట జిల్లా కేంద్రం చేసిన న్యాయం చేయాలంటూ ర్యాలీలు ,నిరసనలు, వినతులు, విజ్ఞప్తులు హోరెత్తుతున్నాయి.అయితే ప్రభుత్వానికి తమ ప్రాంత ప్రజల అభిప్రాయాలను తెలియజేసేందుకు మరింత జోరుగా, రాష్ట్రంలో చర్చనీయాంసంగా మారేలా రాజంపేటలో ఉద్యమం మరింత తీవ్ర రూపం దాల్చబోతుందని జేఏసీ నాయకులు తెలియజేశారు.

**నేడు భారీ ర్యాలీ**

రాజంపేటను జిల్లా కేంద్రం చేసే అంశాన్ని పరిశీలించి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, గత వైసిపి ప్రభుత్వం లో రాజంపేట ప్రాంతానికి అన్యాయం జరిగిందని నేడు కూటమి ప్రభుత్వం కూడా అదే దారిని ఎంచుకోకుండా తగిన న్యాయం చేయాలంటూ శుక్రవారం నాడు భారీ ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల నుండి భారీగా ప్రజలు, నాయకులు, విద్యార్థులు ఇతర సామాజిక వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు కూడా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కూటమి అధినేత చంద్రబాబు నాయుడు కి రాజంపేటకు జిల్లా కేంద్రం కావలసిన అవకాశాలు, అర్హతలతో పాటు ప్రజల అభిప్రాయాలను కూడా వినతుల రూపంలో తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ఈసారి మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని, అవసరమైతే ఎంత దూరానికి వెళ్లిన రాజంపేట అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు ఉద్యమాన్ని ఉధృతంగా నడపాలని ఇక్కడ ప్రజలు నిర్ణయించుకోవడం, అందుకు అన్ని వర్గాలు కూడా సంపూర్ణ సహకారం అందిస్తుండడంతో రాజంపేట జిల్లా కేంద్రం అంశం రాజకీయంగా సంచలనం కాబోతుందని స్పష్టంగా అర్థమవుతుంది. మరి చూడాలి ఇచ్చిన మాట ప్రకారం ప్రజల అభిప్రాయాలను గౌరవించి రాజంపేట జిల్లా కేంద్రం చేసి ఓటమి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దుతు ప్రజల మద్దతు పొందుతుందో లేదో చూడాలి.

## పార్లమెంటరీ అధ్యక్షులు బాబుకు

# అభినందనల వెల్లువ

*** అభిమానం కట్టలు తెంచుకున్న వేళ * 60అడుగుల కటౌట్ కి పాలాభిషేకం చేసిన అభిమానులు**

*** టిడిపి పార్టీ కార్యాలయంలో అంబరాన్నంటిన సంబరాలు * నీ వెంటే మేము వేలాదిగా తరలివచ్చిన యువత**

*** క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన రాజకీయానికి నిదర్శనం సుగవాసి కుటుంబం అంటున్న సీనియర్ నేతలు**



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు లోని ప్రీతం రెసిడెన్సి పక్కనగల టిడిపి పార్టీ కార్యాలయంలో గత మూడు రోజులుగా పండగ వాతావరణం నెలకొంది.పేదల నాయకుడు , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన కీర్తిశేషులు మాజీ ఎమ్మెల్యే మాజీ ఎంపీ సుగవాసి పాలకొండరాయుడు తనయుడు సుగవాసి ప్రసాద్ బాబుని అన్నమయ్య,, మదనపల్లి జిల్లాల తెలుగుదేశం

మిగతా 2లో





## సుపరిపాలన, సుస్థిర అభివృద్ధి, సంక్షేమం..

# ప్రజలకు అందించడంలో కలెక్టర్ల పాత్ర కీలకం

**-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**-సీఎం సూచనల ప్రకారం అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలి**

**-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**రాయచోటి,మేజర్ న్యూస్:** సుపరిపాలన సుస్థిర అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు అందించడంలో కలెక్టర్ల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈనెల 17,18 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన అమరావతిలో జరిగిన 05వ కలెక్టర్ల సదస్సులో రెండవ రోజు అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా... ముఖ్యమంత్రి రాష్ట్ర జల వనరులు, స్వర్ణాంధ్ర 2047లో 10 సూత్రాలు, ఈ-ఆఫీస్, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, పారిశ్రామిక అభివృద్ధి, సూపర్ సిక్స్ పథకాలు, నైపుణ్య అభివృద్ధి, రెవెన్యూ శాఖ, శాంతి భద్రతలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగాముఖ్యమంత్రి

మిగతా 2లో

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రుబీనా ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు చేతుల మీదుగా పల్స్ పోలియో పోస్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు, డాక్టర్ రుబీనా లు మాట్లాడుతూ ఈనెల 21న ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పత్తిస్తాత్మకంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేసిందని 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు ను తప్పకుండా వేయించాలని రాష్ట్రవ్యాప్తంగా పోలియో చుక్కలు వేయడానికి 38,267 సెంటలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలకు పిల్లలకు పోలియో చుక్కలు వేసే విధానాన్ని డాక్టర్ రుబీనా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిడి హైమావతి, సిడిపిఓ రాజమ్మ, ప్రధాన కార్యదర్శి యూసుఫ్, టిడిపి నాయకులు సూపర్వైజర్లు, ప్రభుత్వ వైద్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల బారిన పడొద్దు

**-మైనర్ బాలులకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం**

**-ఎస్సై ఎస్ కే ఎం హుస్సేన్**



**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం రాయవరం గ్రామం నందు రాయవరం గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాలు గురించి, ముత్తు పదార్థాల గురించి, నాటు సారా పై గురించి, సైబర్ నేరాలు గురించి, బాల్య వివాహాలు గురించి, గురువారం సాయంకాలం అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై హుస్సేన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హుస్సేన్ మాట్లాడుతూ తండ్రిదండ్రులు మైనర్ బాలులకు వాహనాలు ఇవ్వడం వల్ల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, తల్లిదండ్రులు మైనర్ బాలులకు వాహనాలు ఇచ్చినప్పుడు ఏవైనా ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులపై కేసు నమోదు అవుతుందని అలాగే గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాలకు యువత బానిసలుగా మారుతున్నారని అటువంటి వారి పైన ప్రజలు అపరిమితంగా ఉండి శక్తి యాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని అంతేకాకుండా బాల్య వివాహాలు చట్టరీత నేరమని అలా బాల్య వివాహాలు చేసిన, మైనర్ బాలికలపై అత్యాచారానికి పాల్పడిన ఫోక్సో చట్టం వర్తించి కేసు నమోదు అవుతుందని సైబర్ నేరగాళ్ల వల్ల జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరగాళ్లు లైవ్ కాల్స్ అంటూ ఫోన్ చేసి మీ బ్యాంకు ఖాతాలో లూటీ చేస్తారని, దొంగతనాలుగు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడి కార్యకర్తలకు మెయిన్ అంగన్వాడీలుగా పదోన్నతి

**- నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**- హాజరైన సిడిపిఓ నాగవేణి,సూపర్వైజర్లు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్,మదనపల్లి పరిధిలో 35 మినీ అంగన్వాడీ కేంద్రములను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.దీనివలన నెలకు రూ.7 వేలు జీతం పొందుతున్న మినీ అంగన్వాడి కార్యకర్తలు మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా మార్పు వలన రూ.11500 /-రూపాయల జీతం అందుకుంటారు.అదేవిధంగా అంగన్వాడి కార్యకర్తలు మొబైల్ యాప్స్ నందు వివిధ రకాల డేటా చేస్తున్నందున వారికి మెరుగైన సమర్థవంతంగా పనిచేయగలరని రాష్ట్ర ప్రభుత్వం వారు 5జి స్మార్ట్ ఫోన్ లను ఇవ్వటం జరిగింది.ఈ మొబైల్స్ ఫోన్లలో 4జి ర్యామ్,64 జీబీ స్టోరేజ్ ఉంటుంది.కావున మినీ అంగన్వాడీ నుండి మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలకు అప్గ్రేడేషన్ ఉత్తర్వులు మరియు 5జి స్మార్ట్ మొబైల్ ఫోన్లను అంగన్వాడి కార్యకర్తలకు శాసనసభ్యులు ఎం.షాజహాన్ బాషా చేతుల మీదులుగా పంపిణీ చేశారు.మినీ అంగన్వాడీ కార్యకర్త నుండి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా అప్గ్రేడ్ అయినవారు మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు.అంగన్వాడీకి వచ్చే పిల్లలను తల్లి కంటే ఎక్కువ బాధ్యతగా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి సిడిపిఓ వై.నాగవేణి,ఏసిడిపిఓ డాక్టర్ సునీత,సెక్టార్ సూపర్వైజర్లు,బిపిసి మరియు అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.





## పార్లమెంటరీ అధ్యక్షులు బాబుకు అభినందనల వెల్లువ



**(మొదటి పేజీ తరువాయి)**పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షులుగా అధిష్టానం నియమించడంతో జిల్లాలోని టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్సాహం మొదలైంది. ఉప్పొంగే అభిమానం వెల్లివిరిసిన వేళ తమ అభిమాన నాయకుని 60 అడుగుల కటౌట్ కి పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్యంగా యువత వేలాది సంఖ్యలో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగానే కాకుండా జిల్లాలోని నలుమూలల నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి పలు విషయాలను చర్చించారు. నాయకత్వ లక్షణాలు కలిగి, జిల్లాలోని నాయకులను సమన్వయం చేసుకుంటూ, కార్యకర్తలకు అండగా నిలిచి, బలమైన ప్రజాదరణతో పార్టీ బలోపేతానికి క్రమశిక్షణ , విలువలతో కూడిన



సరైన నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు అని పలువురు సీనియర్ నేతలు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంతోకాలం పార్టీకి విధేయుడుగా ఉంటూ కార్యకర్తలకు అండగా నిలిచిన వ్యక్తికి అధ్యక్ష పదవిని కేటాయించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు.



## మాజీ సీఎంని మర్యాదపూర్వకంగా కలిసిన ఎం.పి. మేడా రఘునాథ రెడ్డి

**నందలూరు మేజర్ న్యూస్:** తాడేపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాజ్యసభ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.అనంతరం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన వైసీపీ ముఖ్య నేతల విస్తృతస్థాయి సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్లు, ఎంపీలు, శాసనసభ్యులు, నియోజకవర్గ సమన్వయ కర్తలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



### సుపరిపాలన, సుస్థిర అభివృద్ధి, సంక్షేమం..

## ప్రజలకు అందించడంలో కలెక్టర్ల పాత్ర కీలకం

**(మొదటి పేజీ తరువాయి)** మాట్లాడుతూ... సుపరిపాలన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు మరియు సంక్షేమం అజెండాగా కలెక్టర్లు చర్యలు చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. దెబ్బతిన్న ఏపీ బ్రాండ్ ను తిరిగి తీసుకురాగలిగామని, 21 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని, పి పి పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నామని సీట్లు పెరుగుతాయని ఫీజు మాత్రం పెరగదని స్పష్టం చేశారు. గత 18 నెలల్లో ద్రవ్యవేల్బణాన్ని తగ్గించగలిగామని, నేరాల రేటును తగ్గించగలిగామని, సారా తయారీని అరికట్టగలిగామని, తిరుమల ప్రసాదంలో నాణ్యత తీసుకొచ్చామని పేర్కొన్నారు. కలెక్టర్లు మరియు ఎస్పీలు జిల్లాల్లో జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పలు జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ ఇతర జిల్లాలు కూడా అమలు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ లక్ష్యంగా చేసుకొని పాలన సాగించాలన్నారు.ఉత్తమ ఆచరణలు విజయ గాథలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ జిల్లాల కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. స్వర్ణాంధ్ర 2047లో 10 సూత్రాలపై సమగ్ర చర్చ అనంతరం ముఖ్యమంత్రివర్యులు జిల్లా కలెక్టర్లకు వివిధ సూచనలు చేశారు. స్వర్ణాంధ్ర దిశగా ప్రతి శాఖకు స్పష్టమైన రోడ్డు మ్యాప్ సిద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో జీవన ప్రమాణాల మెరుగుదల, ఆర్థిక అభివృద్ధి, పెట్టుబడిల ఆకర్షణ, నైపుణ్య అభివృద్ధి, పేద రహిత సమాజం సాధన మరియు అన్ని విభాగాలు పరస్పర సమన్వయంతో పని చేయడం, ఫలితాల ఆధారిత పాలనను అమలు చేయాలని సూచించారు. పరిపాలనలో సాంకేతికతను వినియోగించుకోవాలని, విద్యార్థులకు విలువలు నేర్పడంతో పాటు క్రీడలు కూడా నేర్పించాలని సూచించారు. సాగునీటి చెరువులలో ఆక్రమణలు ఉంటే తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాకాలం పూర్తయ్యే లోగా అన్ని చెరువులను పూర్తిగా నీటితో నింపాలని సూచించారు. కాస్ట్ ఆప్టిమైసేషన్ ఫ్యూయల్ మరియు ఎనర్జీ పై సమీక్షిస్తూ డీజిల్ పెట్రోల్ వంటి ఇంధనాల ధరలు తగ్గిన ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పీఎం కుసుం పథకం ఎక్కువమంది రైతులు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రతి జిల్లాకు కనీసం ఒక ఉత్పత్తి ప్రత్యేకంగా ఉండాలని తద్వారా ఎమ్మెస్ ఎమ్మెల్యేలకు ప్రోత్సాహం కలుగుతుందన్నారు. 2029 కల్లా అక్షర ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటినుండి ఇప్పటివరకు 4.8 లక్షలు ఉద్యోగాలు కల్పించామని 20 లక్షల ఉద్యోగాలు కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించాల ని, కలెక్టర్లకు సూచించారు. అనంతరం శాంతిభద్రతలపై సమీక్షిస్తూ కలెక్టర్లకు మరియు ఎస్పీలకు ముఖ్యమంత్రివర్యులు మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు వివిధ సూచనలు చేశారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్యమంత్రి దిశా నిర్దేశం మేరకు అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అన్ని శాఖల జిల్లా అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు.





## ఐదో దినం రిలే నిరాహార దీక్షలో ఆటో యూనియన్ సభ్యులు

**-దీక్షను విరమింప చేసిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి**



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో జెఏసి ఆధ్వర్యంలో జరుగుతున్న ఐదో దినం రిలే నిరాహార దీక్ష లో పాల్గొన్న ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ వర్కర్స్ వీరికి సంఘీభావం తెలుపుతూ ప్రభుత్వ విప్ రైల్వే కోడూర్ శాసనసభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి గురువారం సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.జేఏసి ఆధ్వర్యంలో రాజంపేట జిల్లా సాధన కోసం ఎంత దూరమైనా వెళ్తామని జిల్లా ప్రకటించే వరకు నిరవధికంగా నిరాహారదీక్షలు కొనసాగుతాయని, ఇంకా పల్లెల్లోని ప్రజలు కూడా ఎగబడుతున్నారని, అలాగే ఇవ్వాళ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు విద్యార్థునులు భారీ స్థాయిలో ర్యాలీగా బయలుదేరి రైల్వే స్టేషన్ నుంచి టోల్ గేట్ మీదుగా పాత బస్టాండ్ వరకు ట్రాఫిక్ ను కూడా లెక్కచేయకుండా జిల్లా కోసం భారీ ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మనం రాజంపేట జిల్లా కేంద్రం సాధించేవరకు ఇలాగే ప్రతిరోజు రిలే నిరాహార దీక్షలు ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యతోపాటు సైన్స్‌లో నైపుణ్యం సంపాదించండి : ఎంఈఓ త్యాగరాజు

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని విద్యార్థులు సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యతోపాటు సైన్స్‌లో నైపుణ్యం సంపాదించి భవిష్యత్తులో సైంటిస్టులుగా ఎదగాలని ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడులు ప్రోత్సహించారు. గురువారం జడ్పీ హైస్కూల్లో 10 పాఠశాలలకు చెందిన విద్యార్థుల సైన్స్‌ఫెయిర్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రకృతి వ్యవసాయం, గ్రీన్ ఎనర్జీ, వాటర్ మేనేజ్మెంట్, హెల్త్ మరియు బయో సైన్స్, ప్రయోగాలలో ఉత్తమమైన కంపోస్ట్ స్పిన్నర్ మిషన్, నర్సరీ సప్లయింగ్ ప్రొటెక్టర్, స్మార్ట్ స్పెక్టికల్స్ ఫార్ బ్లైండ్, మోడల్ ఆన్ ద కాంటెక్స్ట్ ఆఫ్ రోడ్ సేఫ్టీ, కన్వర్షన్ ఆఫ్ రైన్ వాటర్ ప్రయోగాలు మోడల్ స్కూల్ కు చెందిన మహమ్మద్ యునస్, తంబళ్లపల్లె జడ్పీ హైస్కూల్‌కు చెందిన రాకేష్, మధుప్రియ, కన్నెమడుగు హైస్కూల్ కు చెందిన దిలీప్ కుమార్, చేతన్ రెడ్డిలు ఎంపికయ్యారు. వీరు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరిచిన విద్యార్థులతో పాటు వారిని గైడ్ చేసిన అధ్యాపకులు వైష్ణవి, దేవి హేమలత, రేవతి, నారాయణమూర్తి లనుప్రశంసించి అభినందించారు.ఈ కార్యక్రమంలో జడ్జిలుగా జూనియర్ కాలేజ్ అధ్యాపకులు, స్కూల్ కమిటీ చైర్మన్ శివకుమార్, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సైన్స్ డే





**పీలేరు మేజర్ న్యూస్:** విజ్ఞాన శాస్త్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడానికి పాఠశాల స్థాయిలో గురువారం విజ్ఞానం శాస్త్ర ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి విద్యాశాఖ అధికారిణి పద్మావతి మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యర్రయ్య ఆధ్వర్యంలో బాలికల జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు వెంకటలక్ష్మి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో ఉన్న 15 ఉన్నత పాఠశాలలో మరియు 4 గురుకుల పాఠశాలల విద్యార్థులు తమ నైపుణ్యాలతో, సృజనాత్మకతతో విజ్ఞాన శాస్త్ర ఎగ్జిబిట్స్ (వస్తు ప్రదర్శన నమూనాల)తో ప్రదర్శించారు. పాఠశాలల వారిగా విద్యార్థులు చేసిన వస్తు ప్రదర్శనల ఎన్నిక చేయడం కోసం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పి భాస్కర్ మరియు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుండి దివ్యశ్రీలు విజ్ఞానశాస్త్ర అధ్యాపకులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. మండలంలో 19 పాఠశాలలకు గాను 85 నమూనాలను ప్రదర్శించారు. ప్రదర్శనలో 1. భాషిత బాలికోన్నత పాఠశాల పీలేరు 2. షఫాఅల్మా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ 3. ముజామిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీలేరు 4. టి ఆర్ హేమశ్రీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల పీలేరు5. ప్రసన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల 6. ఏం సిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు కోటపల్లి 7. ఎస్ ఫరీన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీలేరు మెయిన్ వీరు ఏడు విభాగాలలో ఒక్కొక్కరు చొప్పున జిల్లా స్థాయికి ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు, సిఆర్పిలు జే మురళీధర్ రాజు నాగరాజ, మాధవి,శ్వేత, భవితా ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విజయవంతంగా ముగిసిన సైన్స్ ఎగ్జిబిషన్



**కలికిరి మేజర్ న్యూస్:** స్థానిక ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో గురువారం నిర్వహించిన 'సైన్స్ ఎగ్జిబిషన్ మరియు కెరీర్ గైడెన్స్' కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి సురేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. అలాగే కెరీర్ గైడెన్స్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో మొత్తం 50 ప్రాజెక్టులు ప్రదర్శించగా, కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రతిభ కనబరిచిన ఏడు ప్రాజెక్టులు జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయి. అలాగే కెరీర్ గైడెన్స్ పోటీల్లో ప్రతిభ చూపిన ఐదు మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.జిల్లా స్థాయికి ఎంపికైన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టుల్లో జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థిని వి.అనీషా రూపొందించిన వేస్ట్ మేనేజ్‌మెంట్ ఆల్టర్నేటివ్స్‌టు దప్లాస్టిక్', మేడికుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి. అరుణ్ కుమార్ తయారుచేసిన కంపోస్ట్ మేకింగ్', మరికుంటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. పవిత్ర రూపొందించిన 'ఎర్త్ క్వేక్', జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని పీ.త్రితిక్ష రూపొందించిన 'సస్టైనబుల్ అగ్రికల్చర్', అదే పాఠశాలకు చెందిన పీ. హేమ వర్షిణి రూపొందించిన 'జియోమెట్రిక్ పార్క్', నిహారిక రూపొందించిన 'రైన్ వాటర్ హార్వెస్టింగ్', కలికిరి ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులు బి. కళ్యాణ్, పీ. గౌతమ్ రూపొందించిన 'హెల్తీ న్యూట్రిషన్' ప్రాజెక్టులుఉన్నాయి. సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టుల ఎంపికకు జానం సుజాత, భాగ్యలక్ష్మి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించగా, కెరీర్ గైడెన్స్ పోటీలకు ఎస్. మురాషు, ఎస్. ప్రభాకర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహనతోపాటు భవిష్యత్ కెరీర్‌పై స్పష్టతను పెంపొందించింది. పైకార్యక్రమంలో గైడ్ టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలో సైన్స్ ఫెయిర్




**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాలల స్థాయిలో సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, సుండుపల్లి ఎస్ఐ ఎస్ఎంకె హుస్సేన్, మండల విద్యాశాఖ అధికారి -2:రవి నాయక్ లు నాయకులు హాజరయ్యారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక మరియు గణిత సంబంధమైన ఏడు రకాల మోడల్స్ ఏర్పాటు చేసి ప్రదర్శించారు. అనంతరం విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎలా ఎదగాలో ప్రణాళికలు వేసుకుంటారని ఈ ప్రయోగాల ప్రదర్శన వర వారిలోనే బలాలు బలహీనతలు తెలుసుకోవడం వారి జీవన నైపుణ్యమును అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం సైన్స్ ఫెయిర్ నందు విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పింఛ ప్రధానోపాధ్యాయురాలు షాకిరాభాను, సుండుపల్లి ప్రధానోపాధ్యాయురాలు షాకిర బేగం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజనల్ స్థాయి టీచర్స్ క్రికెట్ టోర్నమెంట్లో జయభేరి మోగించిన సుండుపల్లి జట్టు




**సుండుపల్లి మేజర్ న్యూస్:** రాజంపేట డివిజన్ సంబంధించి ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్లో 9 మండలాల జట్లు పాల్గొనగా చిట్వేలి మరియు సుండుపల్లె జట్లు ఫైనల్ రావడం జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన చిట్వేలు జట్టు నిర్ణీత 14 ఓవర్లలో 110 పరుగులు మాత్రమే చేసింది లక్ష చేదనలో సుండుపల్లె చెట్టు అద్భుతమైన బ్యాటింగ్ తో కేవలం 11 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేదించింది బోపనరుగా రంగ ప్రవేశం చేసిన అంజి అద్భుతంగా ఆడి 47 పరుగులు చేసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. రాయవరం హెడ్మాస్టర్ అమృనాయక్ కెప్టెన్గా నిర్వాహకుల నుంచి కప్పు అందుకొని సగర్వంగా జిల్లా పోటీలకు సిద్ధమైన సుండుపల్లె జట్టు

# మిట్స్ యూనివర్శిటీ గూగుల్ క్లౌడ్ ఏఐ బూట్ క్యాంప్ వర్కుషాప్

– హాజరైన క్లౌడ్ సొల్యూషన్స్ ఫౌండర్ కే.యుగేంద్ర బాబు,డైరెక్టర్ పి.దీప



**కురబలకోట,మేజర్‌న్యూస్** : మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం వారు గురువారం గూగుల్ క్లౌడ్ ఏఐ బూట్ క్యాంప్ వర్కుషాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నైకు చెందిన ప్రగ్యాషల్ క్లౌడ్ సోలుషన్స్ కంపెనీ ఫౌండర్ మరియు సిఈఓ కే.యుగేంద్ర బాబు,డైరెక్టర్ పి.దీప మరియు బిజినెస్ ఆపరేషన్స్ ప్రతినిధి జి.అమృత సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఈఓ కే.యుగేంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థులకు మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్,డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఇందుకోసం గూగుల్ క్లౌడ్ ఏఐ ప్లాట్‌ఫారమ్ చాలా ఉపయోగపడుతుందన్నారు. గూగుల్ క్లౌడ్ ఏఐ అనేది గూగుల్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్ (జీసీపీ) ద్వారా అందించబడిన కృత్రిమ మేధస్సు మరియు మెషిన్ లెర్నింగ్ టూల్స్ డెవలపర్‌లు,వ్యాపారాలు మరియు పరిశోధకులకు వారి అప్లికేషన్ డెవలప్మెంటులో ఉపయోగపడుతాయని,ఈ టూల్స్ సులభంగా మరియు తక్కువ ఖర్చుతో అతి క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలను అందిస్తుందన్నారు. కళాశాల పూర్వవిద్యార్థి మరియు ప్రగ్యాషల్ క్లౌడ్ సోలుషన్స్ కంపెనీ డైరెక్టర్ పి.దీప మాట్లాడుతూ గూగుల్ క్లౌడ్‌తో ఏఐపై పరిశోధనలు భవిష్యత్ సాంకేతిక పురోగతికి బలమైన పునాది వేసే ముఖ్యమైన సాధనంగా నిలుస్తుందన్నారు. ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి,రియల్ టైమ్ ప్రాజెక్టులు చేయడానికి మరియు ప్రపంచస్థాయికెరీర్ అవకాశాలను పొందడానికి గూగుల్ క్లౌడ్ విత్ ఏఐ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామనాథన్,విభాగాధిపతి డాక్టర్ ఆర్.కల్పనా, కో – ఆర్డినేటర్స్ డాక్టర్ చొక్కనాథన్,ఎం.గణేష్ రెడ్డి, విశ్వనాథ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోలియో చుక్కలపై అవగాహన ర్యాలీ



**పెనగలూరు, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ప్రభుత్వ డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు పోలియో చుక్కలపై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ ఒక ముఖ్య ఉద్దేశం ఈనెల 21వ తేదీ ఆదివారం నాడు మండలంలోని 45 పోలింగ్ బూతులు లో ఐదు సంవత్సరాల లోపల ఉన్న చిన్నపిల్లలకి పోలియో చుక్కలు వేసే కార్యక్రమం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ తమ పిల్లలకి పోలియో చుక్కలు వేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ తోసూఫ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఈ చుక్కలు పిల్లల నాడి వ్యవస్థ పై దాడి చేసి పక్షవాతానికి గురి చేసే వైరస్ నుంచి రక్షణ కల్పిస్తాయని కావున ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి దేశాన్ని పోలియో రహితంగా ఉండడంలో భాగ్య స్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది, టీచర్లు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# బి.కొత్తకోట ఇంఛార్జి ఎంపీపీగా ఎన్.రాధ ఏకగ్రీవ ఎన్నిక



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండల ఎంపీపీగా ఉన్న లక్ష్మీనరసమ్మపైన నవంబర్ 14,2025వ తేదీన మదనపల్లి సబ్ కలెక్టర్ చల్ల కళ్యాణి సమక్షంలో బి కొత్తకోట మండలం నందు ఉన్న 11 మంది ఎంపీటీసీలలో 10 మంది అవిశ్వాసం ప్రకటించగా దానికి సబ్ కలెక్టర్ ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో బి.కొత్తకోట మండలం లోని 10 మంది ఎంపీటీసీలలో ఒకరైన బడికాయలపల్లి ఎంపీటీసీ ఎన్.రాధ ప్రదీప్ రెడ్డిని ఇన్చార్జి ఎంపీపీగా గురువారం బి.కొత్తకోట ఎంపీడీవో అబ్దుల్ షకూర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బి.కొత్తకోట మాజీ ఎంపీపీ,వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్ మరియు సుమారు 100 మంది వైఎస్సార్సీపీ కార్యకర్తలతో ఎంపీడీఓ కార్యాలయం వద్ద హాజరై నూతనఇంచార్జి ఎంపీపీ ఎన్.రాధకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీటీసీలలో ఎవరు కూడా తెలుగుదేశం పార్టీ వారు లేనందువల్ల,కేవలం వైఎస్సార్సీపీ పార్టీ సభ్యులు మాత్రమే ఉండడంతో





ఇన్చార్జిఎంపీపీగాఎం.రాధ ఎన్నిక లాంఛనమైంది. ఈ సందర్భంగా నూతన ఇంచార్జి ఎంపీపీ రాధ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు .పెండింగులో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. తనను ఇన్చార్జ్ ఎంపీపీగా ఎన్నుకున్న ఎంపీపీలకు, సహకరించిన ఎమ్మెల్యే ద్వారకనాథ రెడ్డి,మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్,ఇతర పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఖాదరవల్లి, కో-ఆప్షన్ మెంబర్ నాసర్, ఎంపీటీసీ రామసుబ్బారెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్ ఫోన్‌లు పంపిణీ



**పీలేరు మేజర్‌న్యూస్** : ప్రభుత్వం అందించిన 4జి ఫోన్లతో సమస్యలు తొలగి క్షేత్రస్థాయిలో రిపోర్టింగ్ వేగవంతం కావడానికి అంగన్వాడీ కార్యకర్తలకు పంచాయతీకార్యాలయంలోగురువారం5జిస్మార్ట్‌మొబైల్స్‌పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు, బిడ్డలకు పాలిచ్చే తల్లులు, పిల్లలకు మెరుగైన సేవలు అందిస్తూ సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడానికి అంగన్వాడీకార్యకర్తలకుప్రభుత్వంఅందించిన 5జి స్మార్ట్ మొబైల్స్ అవసరమని ఆయన తెలిపారు. సిడిపిఓ రాజమ్మ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు 223మందిమహిళలకు మొబైల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కలప రవి, టిడిపి ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర, (సాపల సూరి) మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, జనసేన మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ, రెడ్డి ముని,రాజేష్,ధన శేఖర, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతశాతంపెంచడంతోపాటు అత్యధిక మార్కులు సాధించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న వందరోజులకార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్నమయ్య జిల్లాలోని 337 ప్రభుత్వ పాఠశాలలకు ప్రతి పాఠశాలకు 7 విషయాలకు సంబంధించిన చదువు సహాయక పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు జిల్లా విద్యా బోర్డు కార్యదర్శి తాటిపర్తి గంగాధరం తెలిపారు. పదవ తరగతి విద్యార్థులను ఏ,బీ,సీ,డీ గ్రేడులుగా విభజించామని, ఇందులో ఏ మరియు బీ గ్రేడుల విద్యార్థులను "ప్రకాశించే తారలు"గా, సీ ,డీ గ్రేడుల విద్యార్థులను "ఎగసే తారలు"గా గుర్తించినట్లు తెలిపారు. ఈ చదువు సహాయక పుస్తకాలుఎగసేతారలవిద్యార్థులు ఉత్తీర్ణత సాధించే దుకు, ప్రకాశించే తారల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించేందుకు ఎంతో దోహదపడతాయని చెప్పారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ ఒకవిషయంపైచిన్న పరీక్ష నిర్వహించి, మార్కులను నమోదు చేయడం ద్వారా విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ జిల్లాలో మెరుగైన ఫలితాల సాధనకు ఇది ఉపయోగపడు తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పుస్తకాలను జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణీచేశారు. కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు షరీఫ్, లక్ష్మీదేవి, రామమూర్తి, రమణయ్య, అశోక్, ఫరూక్ సురేంద్ర పాల్గొన్నారు.

# రూరల్ సిఐని సత్కరించిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** నూతనంగా రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.కె రోషన్ ని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు సాధారంగా కలసి శాలువా పుష్పగుత్తులతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రూరల్ మండలాల్లో దళితులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు మరియు కుల వివక్ష చూపుతున్నవారి పట్ల వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలనిఎస్సీఎస్టీ అట్రాసిటీస్ కేసులు నమోదు అయిన వెంటనే నిందితులపై చట్ట పరమైన చర్యలు తీసుకుని వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నెలలో ఒకరోజు దళిత వాడల్లో పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దళితులను చైతన్యవంతం చేయాలని సిఐని కోరడమైనదన్నారు. అందుకు సానుకూలంగాస్పందించిన సిఐ అన్ని వర్గాల వారికి అండగా ఉంటామని చట్టాన్నిసంరక్షిస్తామనిహామీఇచ్చారనివారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లానాయకుల అబ్బవరం నాగయ్య అబ్బవరం రవి కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేదల బాధల్లో అండగా కూటమి ప్రభుత్వం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట తూర్పు పల్లి గ్రామానికి చెందిన ఆకేపాటి చంగల్ రెడ్డి కి 52 వేల551రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ముక్కావారిపల్లె లోని ముక్కా నివాసం వద్ద ప్రభుత్వ విప్ , రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి లు అందజేసారు. అనంతరం ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ పేద ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న వేళ కూటమి ప్రభుత్వం వారి వెంట నిలుస్తోంది. బాధల్లో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నాం అని ఆయన తెలిపారు. అదే కోవలో టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న అనేక కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక పెద్ద ఊరటనిస్తోందని ఆమె అన్నారు. అవసరంలో ఉన్నవారికి ఇలా సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె అన్నారు. అదే విధంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడుకు చెందిన గాడిదల వెం కటయ్యకు 32 వేల వంద రూపాయలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణిముక్కావరలక్ష్మిఅందజేశారు. ఈ కార్యక్రమంలో అనంత రాజు పేట టిడిపి నాయకులు ఆకేపాటి సుకుమార్ రెడ్డితో పాటు పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# మదనపల్లె ముద్దుబిడ్డ ఎమ్మెల్యే షాజహాన్ బాషా

▪ జిల్లా ఏర్పాటులో ఆయన పాత్ర క్రియాశీలకం ▪ కొనియాడిన తొగటవీర క్షత్రియ సంఘం నాయకులు ▪ శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఘనసన్మానం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి జిల్లాను సాధించి ప్రజల చిరకాల స్వప్నాన్ని నిజం చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషాను శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఘనంగా సన్మానించారు.గురువారం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ కమిటీ మరియు తొగటవీర క్షత్రియ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,తొగటవీర క్షత్రియ సంఘం గౌరవాధ్యక్షులు మోడెం వెంకటరమణ,అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య,గౌరవ ఉపాధ్యక్షులు ఉప్పు రామచంద్ర,మోడెం సిద్ధప్ప,రామిశెట్టి నీలకంఠ,బండి నాగరాజ,లక్ష్మీనారాయణ,కురముట్ల నాగరాజు మరియు రామిశెట్టి కృష్ణ (కమలామ్రి), వేణు గోపాల్,అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు భోజనపు వెంకటనారాయణ,ఆర్.కె.మోహన్,బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, పురాణం వెంకటరత్నం,శీలం రమేష్,ఉప్పు శ్రీనివాసులు, రామిశెట్టి రెడ్డి కేశవ,రెడ్డి రాయల్,బాలమాలి శేఖర్,పురం శ్రీనివాసులు,గంగులప్ప అధిక సంఖ్యలో తొగటవీర క్షత్రియ కులబాంధవులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పురాణం చంద్రశేఖర్,మోడెం వెంకటరమణ, నీలకంఠ, మోడెం సిద్ధప్ప,రామిశెట్టి రత్నమయ్యతోపాటు పలువురు మాట్లాడుతూ నీరుగుట్టువారిపల్లిలో చేనేత రంగాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న తొగటవీర క్షత్రియులకు వృద్ధాప్యంలో ఆశ్రయం అవసరం చాలా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.కావున శ్రీచౌడేశ్వరి దేవి వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేసుకోవడానికి మూడు ఎకరాలు స్థలాన్ని మంజూరు చేయాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా స్థానిక కదిరి రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ నుంచి అమ్మచెరువుమిట్ట వరకు నీరుగుట్టు వారిపల్లితో కలిపి సుమారు లక్ష జనాభా ఉన్నారని, అందులో మరణించిన వారి అంత్యక్రియలకుగాను స్మశాన వాటికను ఏర్పాటు చేస్తూ స్థలం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మదనపల్లెను జిల్లాగా ప్రకటించటం, మదనపల్లి జిల్లాను సాధించటంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చూపిన చొరవను ప్రసంసించారు.పట్టణం విస్తరిస్తున్ననేపథ్యం,జిల్లాకేంద్రం కావడంతో వృద్ధాశ్రమానికి,స్మశాన వాటికకు సహృదయంతో స్థలాలను కేటాయించాలని కోరారు.మదనపల్లి పట్టణ అభివృద్ధికి శ్రీ తొగటవీర క్షత్రియ సంఘం తమ పూర్తి సహకారం మిస్తుందని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ తోగటవీర క్షత్రియ సంఘం విజ్ఞప్తి మేరకు వృద్ధాశ్రమం మరియు స్మశాన వాటిక ఏర్పాటు కు స్థలాలను కేటాయిస్థామని హామీ ఇచ్చారు. మదనపల్లి జిల్లా కావడానికి అనేక అర్హతలు ఉన్నాయని గుర్తు చేశారు.దేశానికి జనగణమన నువ్వు అందించిన ఖ్యాతి మదనపల్లికి ఉందన్నారు.సమీపంలోనే ఆంధ్రా ఊటీ హార్సిలీహిల్స్,క్షయ వ్యాధి నిర్మూలనకు గుర్తింపు పొందిన టీబీ శానిటోరియం,చదువుల తల్లికి నిలయంగా మారిన వీటి కళాశాల,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించిన ఎమ్మెల్యేల ఆసుపత్రి,ఆసియా ఖండంలోనే టమోటా ఎగుమతులలో ఖ్యాతి గడించిన మార్కెట్ యార్డ్,దేశంలోనే అతి పెద్ద రెవిన్యూ డివిజన్ కేంద్రంగా మదనపల్లె గుర్తింపు పొందిన విషయాన్ని గుర్తు చేశారు.మదనపల్లి జిల్లా కేంద్రం అయితే 60 ప్రభుత్వ శాఖలో ఇక్కడికి వస్తాయన్నారు.కంచి,ధర్మవరంకు ఎలా ప్రత్యేకమైన గుర్తింపు ఉందో మదనపల్లి చేనేత రంగానికి అదేవిధమైన గుర్తింపు తీసుకువస్తామని ప్రకటించారు.ఇందుకోసం తిరుమల తిరుపతి దేవస్థానంతో ప్రభుత్వం ద్వారా చర్చించి తిరుమలలో శ్రీవారికి సమర్పించే పట్టు వస్త్రాలు మదనపల్లినుంచిఅందించేవిధంగా చర్యలు తీసుకోవడానికి గట్టి ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. నీరుగట్టువారిపల్లి ప్రజలకు ఎలాంటి సమస్యలను నేరుగా సంప్రదించవచ్చునన్నారు.సేవా కార్యక్రమాలలో తొగట వీర క్షత్రియులు ఇతరులకు స్ఫూర్తి అని ప్రశంసించారు.



# అన్ని శాఖల పనితీరును మెరుగుపడాలి



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గౌస్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో జ్యోతీశ్వర రాజు లు మండల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి మండల ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను వివరించారు. ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను లేవనెత్తి అధికారులను నిలదీశారు. మట్లి సర్పంచ్ నాగార్జున చారి మాట్లాడుతూ మట్లి ఎల్లంపల్లి నుంచి తొగటపల్లి వరకు వర్షం పడినప్పుడు రోడ్డుపైన నీరు నిలిచి ప్రజలు, విద్యార్థులు, ఇబ్బందులు పడుతున్నారన్నారు. సైడ్ కాలువ తీయాలని కోరారు. వీరబల్లి బస్టాండ్ దగ్గర పోలీస్ స్టేషన్‌కుపోయేరోడ్డు మురికి నీటితో నిండిపోయింది అన్నారు. పరిష్కార మార్గాలు లేవా అని నిలదీశారు. ఎంపీడీవో మట్లి గ్రామపంచా యతీ కార్యదర్శి పిలిచి పరిష్కార మార్గం చూపించాలన్నారు.డి.రాచపల్లి సర్పంచ్ నాగులమ్మ తనయుడు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజల అందరికీ ఉపాధి పనులు కల్పించాలని కోరారు. ఏపీఓ చంద్రకళ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రభుత్వం150రోజులుపని దినాలు కల్పించిం దన్నారు. పనులు కావాల్సినవారు డిమాండ్ నోటీస్ ఇస్తే వెంటనే వారికి పని కల్పిస్తామన్నారు. ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు అవృవద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారి పట్ల తాము కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వివిధ శాఖలకుచెందినఅధికారులు హాజరు కాకపోవడాన్నివారుతప్పుబట్టారు.కార్యక్రమంలో తహసిల్దార్ ఖాజాబీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి : ఎస్సై రామకృష్ణ



**గాలివీడు,మేజర్‌న్యూస్ :** మాధకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని వాటికి దూరంగా ఉండాలని ఎస్సై రామకృష్ణ తెలిపారు. గురువారం శక్తి టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో ఎస్సై రామకృష్ణ గోట్టివీడు జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ నేటి సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మహిళలు మరియు బాలికలపై జరిగే నేరాలు, బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన శిక్షలు మరియు సామాజిక నష్టాలపై వివరించారు.అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక,మానసికంగా కలిగే దుష్ప్రభావాలు, రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరం, ఈవ్ టీజింగ్ నివారణ, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ మధ్య తేడాను విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. ఏవైనా అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెరిగి, తమను తాము రక్షించుకునే విధంగా జాగ్రత్తలుతీసుకోవాలని,బాధ్యతాయుత పౌరులుగా మారాలని శక్తి టీమ్ సభ్యులు పిలుపునిచ్చారు.

# మహిళల వేధింపుల నివారణకు శక్తి యాప్

### మైనర్ డ్రైవింగ్‌పై పోలీసుల నిఘ

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** డిజిటల్ అరెస్టు బెదిరింపులకు భయపడవద్దని గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు చెప్పకూడదని మహిళల వేధింపుల నివారణకు శక్తి యాప్ వాడకం మంచిదని. చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. గురువారం, చిట్వేలి మండల పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థినీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమల్లోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు ఆన్లైన్ బెట్టింగ్ వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పాఠశాలలో ఉన్న ఆడపిల్లలకు ఎవరైనా తగలరానిచోట తగిలినప్పుడు శరీర అవయవాలపై ఎవరైనావికృతంగాప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రులకు చెప్పాలన్నారు. చిన్నపిల్లలపై ఆకృత్యాలను అరికట్టే పోక్స్ చట్టంపై బాల్యవివాహాలపై పూర్తి అవగాహన బాలికలకు అందించడం జరిగిందన్నారు. అమలులోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు ఆన్లైన్ బెట్టింగ్ వల్ల జరిగే నష్టాలపై ఇంట్లో ఎవరైనా అలాంటి వారు ఉంటే వారి పట్ల జాగ్రత్తలు వహించేలా పిల్లలు వారికి సూచనలు ఇవ్వడంతో పాటు మితిమీరిపోయినప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి అంశంపై పూర్తి అవగాహన మండల వ్యాప్తంగా విద్యార్థి దశ నుండి కూడా తెలుసుకోవలసిన విషయాలను తెలియచేస్తూ శాంతిభద్రతల పట్ల అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తులసి, పాఠశాల ఉపాధ్యాయినీ రాళ్ళు పోలీస్ సిబ్బంది పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేటను జిల్లా కేంద్రం గా చేయాలని పాఠశాల విద్యార్థులు ర్యాలీ




**నందలూరు మేజర్ న్యూస్:** రాజంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని గురువారం నందలూరులోని జ్ఞాన దీప్తి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ జానకి నాథ్ ఆధ్వర్యంలో సౌమ్యనాథ స్వామి ఆలయం నుండి అరవపల్లి ఆర్%డ%బి బంగ్లా వరకు భారీగా ర్యాలి నిర్వహించారు. అనంతరం నందలూరు బస్టాండ్ కూడలిలో మానవహారాన్ని నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు . విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు రాయచోటి వద్దు రాజంపేట ముద్దు అనే నినాదంతో బస్టాండ్ వరకు కొనసాగారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ , టిడిపి నాయకులు సుబ్బ నరసయ్య, జనసేనా నాయకుడు కొట్టే శ్రీహరి, హ్యూమన్ రైట్ మైనార్టీ సెల్ నాయకుడు జుల్ఫీకర్. ర్యాలీలో తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## రాజంపేట జిల్లా సాధన జేఏసీ రిలే నిరాహార దీక్ష శిబిరానికి కళాకారుల సంఘీభావం

**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణంలో పాత బస్టాండ్ సర్కిల్లో గురువారంఏర్పాటుచేసినజాయింట్‌యాక్షన్‌కమిటీ దీక్షా శిబిరానికి రాజంపేట రైల్వే కోడూరు ప్రాంతాలకు చెందిన పలువురు కళాకారులు పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు ఈ సందర్భంగా జిల్లా కేంద్ర ఆవశ్యకత ఔన్నత్యాన్ని కొనియాడుతూ జిల్లాను రాజంపేట కేంద్రంగాచేయాలని కోరుతూ పలువురు కళాకారులుపాటలనుగానం చేశారు ఈ సందర్భంగా జనసేన పార్టీ పార్ల మెంటరీ సభ్యుడు వెల్లటూరు శ్రీనివాసరాజు కళాకారులను అభినందిస్తూ పూలమాలలతోసత్కరించారుఅంతకుముందుగాఘంటసాలఎస్పీ బాల సుబ్రమణ్యం చిత్రపటాలకుపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు జాయింట్ యాక్షన్ కమిటీఈయొక్కఅవకాశాన్నికల్పించినపలువురు నాయ కులకు కృతజ్ఞతలు తెలిపారు.రాజంపేట పట్టణానికి చెందినకళాంజలి సాంస్కృతిక సంస్థ, ఆలాపనఆర్కెస్ట్రారిథంఆర్కెస్ట్రాకళకారులు,గాయనిగాయకులు ఎస్ కళాంజలి, కృష్ణారెడ్డి పెంచలయ్య శీను శివ ప్రసాద్, ఆర్ వి సుబ్రహ్మణ్యం పోస్టుమాస్టర్ లక్ష్మీ నారాయణ,రిటైర్డ్‌పోస్ట్మాన్ సీతారామయ్య గాయని మణులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
19 డిసెంబర్ 2025

# రాయచోటి వద్దు, రాజంపేట ముద్దు

## 5 రోజుల దీక్షలో ఆటో యూనియన్



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణంలో 'రాయచోటి వద్దు, రాజంపేట ముద్దు' అనే నినాదంతో జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న 5 రోజుల రిలే నిరాహార దీక్షలో ఈరోజు ఆటో యూనియన్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. వందలాది ఆటోలు ర్యాలీలో పాల్గొని తమ నినాదాలతో రైల్వే కోడూరు దద్దరిల్లేలా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు స్కూల్ కరస్పాండెంట్లు ప్రతి ఒక్కరూ పాల్గొనడం జరిగినది.





# ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

– ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే సీఎం చంద్రబాబు విజనరీ – మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ విమర్శలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ప్రజాసంక్షేమాన్ని,సమస్యలను గాలికి వదిలేసిన సిఎం చంద్రబాబునాయుడు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ విమర్శలు గుప్పించారు. తాడేపల్లిలో జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాల సమావేశంలో పాల్గొన్న నిస్సార్ అహ్మద్ అనంతరం మీడియాతో మాట్లాడారు.కూటమి పాలనలో భూ కబ్జాలు,శాండ్ మాఫియా,మద్యం మాఫియా నడుస్తోందని ఆరోపణలు గుప్పించారు.ప్రజా పాలన గాలికి వదిలేసి కేవలం దోపిడీ పాలన చేస్తూ నాలుగు సంవత్సరాలు కాలం గడిపేసి మరో సంవత్సరం ఎన్నికలు ఉన్నప్పుడు కల్లబొల్లి మాటలు





చెప్పి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తాడన్నారు.ఇక ప్రజలు వారి మాటలు నమ్మే పరిస్థితి లేదన్నారు.ప్రజల దగ్గరకు వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న మోసాన్ని తెలియచేయడం జరుగుతోందన్నారు.ప్రజలకు అవగాహన కల్పించి, గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన పథకాలు,సంక్షేమం తెలియజేయడం జరిగిందని తెలిపారు.మరోవైపు మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ద్వారా కార్పొరేట్ విధానంలో భారీగా నగదు చేతులు మారి క్విడ్ కో ప్రోగా మారిందని ఆరోపణలు చేశారు.పిపిపి విధానంపై పలు అనుమానాలువున్నాయని,ప్రజలు గ్రహించడం జరిగిందని వివరించారు.మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు వైద్యం,పేద విద్యార్థులకు వైద్య విద్య అందించాలని తెచ్చిన మెడికల్ కాలేజీలతో పేరు వస్తుందని,జగన్మోహన్ రెడ్డిపైన కోపంతో ప్రయివేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు గ్రహించిమెడికల్‌కాలేజీల ప్రయివేటీకరణను అడ్డుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# భవిత కేంద్రం చిన్నారులకు భోజన వసతి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పికెఎం – ఉడా సెక్రటరీ పి.ఆర్.మనోహర్ తండ్రి పి.వి కృష్ణమూర్తి జయంతి సందర్భంగా బి.కొత్తకోట పట్టణం స్థానిక భవిత కేంద్రంలోని దివ్యాంగ పిల్లలకు పట్టణంలోని యువకులు కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి,టి.జనార్ధన్,కే.వేణుగోపాల్ లు గురువారం భోజనాలు ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా భవిత కేంద్రంలో చిన్నారులకు భోజనం వసతి ఏర్పాటు చేసి,వారితో గడపడం ఆనందంగా ఉందన్నారు.దివ్యాంగుల పట్ల వివక్ష చూపకుండా వారిని ప్రేమతో ఆదరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.



# నిఖా వేడుకలో పాల్గొన్న పిసిసి జనరల్ సెక్రెటరీ అల్లాబకష్

**రామాపురం, మేజర్‌న్యూస్ :** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని గునికుంట్ల రోడ్డు వైపు ఉన్న ఒక ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన ప్రముఖ లారీ ఓనర్ గౌసుపీర్ కుమారుడు మన్సూర్ అహమ్మద్ నిఖా వేడుకలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తూముకుంట గ్రామ ఉపసర్పంచ్ గౌస్ బాషా, షేక్ అమీర్ భాష, ఆరిపుల్ల, మహబూబ్ బాషా, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా బోలా శంకర్



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** మల్లేల సుబ్బన్న యాదవ్ 20వ వర్ధంతి సందర్భంగాఆయనవారసులు మల్లేల నాగవేణి సుబ్రహ్మణ్యం మల్లేల చంగల్ రాయుడుమల్లేలవెంఃటసుబ్బమ్మ వారి పిల్లలు కలిసి తండ్రి సంస్మరణ దినోత్సవంసందర్భంగా గాంధీనగర్ పెరాలసిస్ పేషెంట్ నిరుపేద మైనారిటీ వృద్ధురాలు మైమున్ మరియు పగడాల పల్లిలో నిరుపేద మహిళా చంచమ్మ కు వంట సరుకులు బియ్యం బస్తా పంపిణీ చేయడానికి భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మందల నాగేంద్ర మరియు సంస్థ సభ్యులు అందిస్తున్న సహకారం అత్యంత విలువైనది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సభ్యులు రమేష్ బాబు, వాసా బాబు వై.రత్తయ్య టి. ఆంజ నేయులు బి.నాగ రాజా కె.శంకరయ్యయన్.కుమార్ పి.సుబ్బారాయుడుకె. శంకర యం.సుబ్రమణ్యం గౌసియాబేగం.వైయన్.నాయుడు పి.లిల్ కుమార్. బి.జష్వంత్.మరికొందరు సభ్యులు. ఇలాంటి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని దాతలు ఎవరైనా ఉంటేదయచేసి మా భోళా శంకర్ సేవా సమితి తరపున దాతల ఆధ్వర్యంలో జరుపబడును ఆసక్తి ఉన్న వారు మా భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మందల నాగేంద్రతో ఫోన్లో సంప్రదించవచ్చు 9885372959.



# మరో కొత్త ఆలోచనతో పోస్టల్ సేవలు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో రైల్వే కోడూరు మండలం రెడ్డివారిపల్లి పోస్ట్ ఆఫీస్ నుండి మెరుగైన సేవలను అందించిన కారణంగా రెడ్డివారిపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ని అభినందిస్తున్న పోస్టల్ సూపర్డెంట్ రాజేష్ మరియు రాజంపేట సబ్ డివిషన్ ఇన్స్పెక్టర్ వెంకట ప్రసాద్ ఈ సందర్భంగా రెడ్డివారిపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చెన్నయ్య మాట్లాడుతూ..నా సేవలను గౌరవించి నాకు ఈ ప్రశంసలు అందించిన సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ రాజేష్‌కి సబ్ డివిజనల్ హెడ్ వెంకట ప్రసాద్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను, అదేవిధంగా పోస్టల్ సేవలను ప్రజలు అన్ని విధాల వినియోగించుకోవాలని, తపాలా సేవలను ప్రజలకు చేరువ అయ్యే విధంగా సాయి శక్తుల శ్రమిస్తున్నామన్నారు. ప్రజలకు పోస్ట్ ఆఫీస్ సేవల పట్ల అవగాహన సభలు, క్యాంపెయింగ్ ల రూపంలో నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రెడ్డివారి పల్లి గ్రామ పెద్దలకి వారు ఒకప్రత్యేక సందేశాన్ని అందించారు. అదేమిటంటే ప్రజల పట్ల సేవా భావంతో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు ఎవరైతే ఉన్నారో వారు వారి గ్రామంలోని పేద బడుగు బలహీన వర్గ ప్రజల కు చేదోడుగా ఉంటూ పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలను ప్రారంభించుటకు మొదటి సహకారం అందించాలని వారు విన్నపించు కున్నారు. తపాలా సేవలలో పప్రదమైనదిగా సుకన్య సమృద్ధి యోజన



పథకం అందుబాటులో ఉన్నది మీ గ్రామంలోని 10 సంవత్సరాలలోపు ఉన్న బాలికలు ఈ పథకానికి అర్హులు కావున మీ గ్రామంలోని అర్హులైన బాలికలందరికీ 250 రూపాయలు మొదటి డిపాజిట్ స్పాన్సర్ చేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులు మీరు కాగలరన్నారు. మా ఈ విన్నపాన్ని స్వీకరించి మీ గ్రామ ప్రజలకు భరోసాగా నిలుస్తారని ఆశిస్తున్నామన్నారు.

# ఆరోగ్యశ్రీకి అనారోగ్యం

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలపై ద్రుష్టి సారించాలని మాలమహానాడు,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు అన్నమయ్య జిల్లా ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి "డాక్టర్" పి.లోక వర్ధన్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, పీలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, లు మాట్లాడుతూఅన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం లోని ఆరోగ్య శ్రీ సేవల్లో నెట్ వర్క్ ఆసుపత్రులలో తమ చేతివాటం చూపిస్తున్నాయి ఆసుపత్రుల తీరుపై బాధితులు పలుమార్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఆరోగ్య శ్రీ పథకం వైద్య సేవ పొందే రోగికి ఉచిత అడ్మిషన్ అవసరమైన వైద్య పరీక్షలు శస్త్ర చికిత్సలతో పాటు ఆసుపత్రి నుంచి డిస్చార్జ్ అయ్యే వరకు మందులు రూమ్ సదుపాయం అల్పాహారం రెండు పూటలా భోజనం వైద్య సేవలు అందించాలి డిస్చార్జ్ సమయంలో రోగికి సరిపడా మందులు బస్సు చార్జీలు ఇచ్చి పంపాలి ఆసుపత్రులపై అజమాయిషి కొరవడటంతో ఆసుపత్రుల ఇష్టారాజ్యంగా మారింది మత్తు ఇచ్చేందుకనో, వైద్యానికి అప్రూవల్ రావడానికి ఆలస్యమవుతుందనో,కొన్ని వైద్య పరీక్షలు బయట చేయించాలనో,మందుల కోసమనో,ఇలా రకరకాల కారణాలు చెప్పి రోగుల నుంచి డబ్బులు



గుంజుతున్నారు కాన్పులకు సైతం సొమ్ములు చెల్లించాలంటున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి ఎందుకొచ్చిన గోడవన్నట్టు చాలా మంది రోగులు ఆసుపత్రి యాజమాన్యాలు అడిగినంత సొమ్ములు చెల్లించి అక్కడితో వదిలేస్తున్నారు ఇలా అక్రమ వసూళ్లు చేస్తున్న ఆసుపత్రులపై ద్రుష్టి సారించి ఆరోగ్య శ్రీలో అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేసేవిధంగా అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం దుర్మార్గం

## పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని తీవ్రంగా ఖండించిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్** : గ్రామీణ భారత అభివృద్ధికి మూలస్తంభంగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేయడం అన్యాయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం తన అసలు ధోరణిని బయటపెడుతోందన్నారు. 2006లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీల సహకారంతో కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంతో కలిసి ఈ చారిత్రాత్మక చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించారనిగుర్తుచేశారు. ఈ చట్టం వల్ల గ్రామీణ రహదారులు అభివృద్ధి చెందాయని, వలసలు తగ్గాయని, లక్షలాది కుటుంబాలకు ఉపాధి లభించిందన్నారు. అప్పట్లో గ్రామ పంచా యతీలకు ఒక్క రూపాయి నిధులు కేటాయించే పరిస్థితి కూడా లేకపోయిన సమయంలో, కేంద్ర ప్రభుత్వం నుంచి 90 శాతం నిధులతో అమలైన ఎన్ఆర్ఈ జీఎస్ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిందన్నారు. ఒకప్పుడుపాలమూరువలసలు, ఉత్తరాంధ్ర కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలు దేశవ్యాప్తంగా చర్చకు వచ్చిన విషయాలను గుర్తు చేస్తూ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలమూరు ప్రాంతంలో అనేక జల ప్రాజెక్టులను చేపట్టి వలసలను అడ్డుకున్నారని



తెలిపారు. అదేవిధంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు సర్ఫేస్ వాటర్ అందించి ఉత్తరాంధ్ర ప్రజలకు వరంగా నిలిచారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడమే కాకుండా, రాష్ట్రాలపై 40 శాతం నిధుల భారం మోపడం ద్వారా కూలీలకు ఉపాధి లేకుండా చేసే కుట్ర చేస్తోందని ఆరోపించారు. పేరుకే 120 రోజుల ఉపాధి హామీ అంటున్నారని, కానీ రాష్ట్రాలు ఆ నిధులను సమకూర్చుకోలేని పరిస్థితుల్లో గ్రామీణ కూలీలకు పనులు దొరకక, గ్రామీణ రహదారుల నిర్మాణాలు కూడా నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ కింద 75:25 నిష్పత్తి ఉండేదని, దీనిని 60:40 శాతంగా మార్చిందన్నారు అయితే రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన 10 శాతం నిధులను సమకూర్చలేక పోతుండటంతో కూలీలకు చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. 40 శాతం భారం రాష్ట్రాలపై మోపడం వల్ల ఈ రాష్ట్రంలో దాదాపు ఒక కోటి మంది కూలీలపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు తెలిపారు. గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి అద్భుతమైన భవనాలు నిర్మించి, ఉద్యోగాలును నియమించారన్నారు. ఆ సచివాలయ వ్యవస్థను కూడా స్వర్ణ గ్రామంగాపేరుమార్చి,ఎన్డీఏ కూటమి, చంద్ర బాబు ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, జగన్‌కు మంచి పేరు వస్తుందన్న రాజకీయ ద్వేషంతో సచివాలయ ఉద్యోగులు, అధికారులను సక్రమంగా పనిచేయనివ్వడం లేదన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ దిశగా నడిపించడం దుర్మార్గమైన పాలనా సంస్కృతికి బిజెపి, టి డిపి కూటమి ప్రభుత్వ తీరు నిదర్శనమన్నారు. దేశం కోసం మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు ప్రపంచానికే తెలుసని, ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ధ్వంసం చేసే ఈ విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# చెత్తకుప్ప తొలగింపు



**గాలివీడు,మేజర్‌న్యూస్** : మండలకేంద్రంలోని పెద్దూరు ఉర్దూ స్కూల్ వద్ద ఉన్న చెత్త కుప్పను పంచాయతీ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ ఉర్దూ స్కూల్ ముఖ ద్వారం నిర్మాణం పనులు జరుతున్నందున పాఠశాల ప్రాంగణంలో ఉన్న వ్యర్థాలు,చెత్తను బయట వెయ్యడం జరిగిందన్నారు. ఆ చెత్త కుప్పను గురువారం జేసీబీ యంత్రం,ట్రాక్టర్ల సహాయంతో పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య పనుల అనంతరం దోమల వ్యాప్తిని అరికట్టడం కోసం బ్లీచింగ్ పౌడర్ ను చల్లారు. చుట్టుప్రక్కల నివాసముంటున్న వాళ్ళు పాఠశాల ప్రాంగణంలో చెత్తాచెదారం వెయ్యవద్దని సూచించారు.

# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయండి

## జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె.సుబ్రమణ్యం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:**
రాయచోటి పట్టణం లోని డైట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం ప్రధానోపాధ్యాయులకు సూచిం చారు. గురువారం మధ్యాహ్నం తన కార్యాలయంలో మాట్లాడుతూ వికసిత్ మరియు ఆత్మ నిర్భర్ భారత్ కోసం స్టెమ్ అను ప్రధాన ఇతివృతం ఆధారంగా పాఠశాల స్థాయి నుండి జాతీయస్థాయి వరకు విద్యార్థులకు సైన్స్ ఫెయిర్లు నిర్వహించబడుతున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామరాజు ఆదేశాల మేరకు ఈనెల 16వ తేదీన పాఠశాల స్థాయిలోనూ, 18వ తేదీన మండల స్థాయిలోనూ విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ లు నిర్వహించామన్నారు. ఈనెల 20వ తేదీన రాయచోటి లోని డైట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న జిల్లాస్థాయి సైన్స్ ఫైర్ లో మండల స్థాయి విజేతలంతా పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేటట్లు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ నుండి 11 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం

## కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ప్రశంసలు - ఘనంగా సొసైటీ 2026 నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా,మదనపల్లె మండలం,కురవంక సచివాలయం నందు గురువారం నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ 2026 నూతన ఏడాది క్యాలెండర్లను ఐటీయూసీ నాయకులు,నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జి.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సర్పంచ్ పసుపులేటి చలపతి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా సర్పంచ్ పసుపులేటి చలపతి మాట్లాడుతూ నూతన సంవత్సరం (2026) క్యాలెండరును ఆవిష్కరించడం సంతోషంగా



ఉందన్నారు. కృష్ణమూర్తి నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడని అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాలు మరింత ముమ్మరంగా చేయాలని ఆకాంక్షించారు. అనంతరం జి.కృష్ణమూర్తి మాట్లాడుతూ నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ అనేక స్వచ్ఛంద సంస్థలలో ఒకటిగా గుర్తింపు పొందడం పట్ల సంతోషంగా ఉందని తెలిపారు. నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా విద్య,ఆరోగ్యం,పిల్లల సంరక్షణతో పాటు మానసిక వికలాంగుల సంక్షేమం కోసం నిరంతరంసేవలుఅందిస్తున్నామని తెలిపారు. ఇందులోభాగంగాప్రజలకు ముందస్తు క్రిస్మస్, నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోనాగరాజ,కృష్ణ మూర్తి, నారాయణ ,రెడ్డమ్మ, రాజమ్మ,హనుమంతు,కేశవలు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఉత్తీర్ణత సాధించాలి

## ఎంపీడీవో హరినారాయణ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలంలోని సోంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం ఎంపీడీవో హరి నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలను సందర్శించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని పరీక్షలలో మంచి మార్కులు సాధించేలా శ్రమించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు శ్రమించాలని అన్ని సబ్జెక్టులలో మంచిమార్కులు సాధించాలని ఎంపీడీవో హరి నారాయణ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన అందించాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయుల చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలను పరిశీలించి తక్కువ శాతం వచ్చిన సబ్జెక్టులలో విద్యార్థులను మెరుగుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ టేబుల్ వితరణ

## వలసాని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గోపాల్ యాదవ్



**చిట్వేలి, మేజర్‌న్యూస్** : నూతన ప్రభుత్వ ఆసుపత్రికి తమ వంతు సహకారంగా 2019 నుండి ప్రభుత్వ ఆసుపత్రికి సహకారం అందిస్తున్న వలసాని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు. వలసాని గుండాలయ్య కుమారుడు గోపాల్ యాదవ్, గురువారం, ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీ టేబుల్ వితరణ చేశారు. మెడికల్‌ఆఫీసర్ అన్సారి, ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా ప్రభుత్వ ఆసుపత్రికి ఎంతో సహకారం అందించారన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతినెల తొమ్మిదవ తేదీ జరిగే గర్భవతులకు హెల్త్ చెకప్ వచ్చే మహిళలకు మంచినీరు జ్యూస్ ప్యాకెట్లు అల్పాహారం అందించే వారిని తెలియజేశారు. పాత ఆసుపత్రి భవనంలో రోగులకు వారు కూర్చునేందుకు సిమెంట్ బెంచ్ లు కూడా వేయించారని తెలియచేశారు ప్రభుత్వాసుపత్రికి ఏమైనా అవసరం ఉన్నప్పుడు చిన్నచిన్న వస్తువులు డొనేట్ చేస్తున్నారని ప్రభుత్వాసుపత్రి తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైసాని వెంకటసుబ్బా సత్యనారాయణ

# భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ముక్కా వరలక్ష్మి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు పట్టణం సూర్య నగర్ బైసాని వెంకటసుబ్బాసత్యనారాయణమరణించారనితెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో కూటమి నాయుకులు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు మరియు పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించడం జరిగినది అంతేకాకుండా వారితో పాటు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు అర్పించారు.

## విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని నల్లతిమ్మాయ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అన్నమయ్య జిల్లాను వెటర్నరీ డిపాట్మెంట్‌లో సూపరింటెండెంట్‌గా పనిచేసే టి పాపయ్య పాఠశాల కు విచ్చేసి పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు స్టడీ మెటీరియల్ అందించి ప్రతి ఒక్కరు మంచి మార్కు లతో పాస్ అయ్యి పాఠశాల కు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హె.ఎం. బి .వెంకటేశ్వర్లు, శిబివుతుల్లా , నిత్యపూజయ్య, యం. చంద్రశేఖర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** చుక్కపల్లెచెరువు అధ్యక్షులు లింగుట్ల వెంకటయ్య నాయుడు సాంవత్సరికం సందర్భంగా గురువారం వారి తనయులు లింగుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామసముద్రం కొట్టాల పల్లి ఎంపీపీ పాఠశాలలో విద్యార్థులకు అన్న వితరణ చేసి విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ చక్రధర్ రాజు, టిడిపి మండలాధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు, ఉమ్మినేని విజయ్, నారాయణ నాయుడు, పోలూరి కృష్ణమూర్తి నాయుడు, రెడ్డిపాక శివ, లింగుట్ల నరసయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగుట్ల వెంకటయ్య నాయుడు జీవిత పరమాంతం ప్రజాసేవలోనే గడిపారని, ఆయన జీవితం ఆదర్శప్రాయమని కొనియాడారు

## పెండింగ్ కేసులు త్వరతగతిన పూర్తి చేయండి

డిఎస్పి మహేంద్ర



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో మదనపల్లి డిఎస్పిమహేంద్ర గురువారం సర్కిల్ పరిధిలోని ఎస్ఐలతో నేరాల నియంత్రణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి స్టేషన్ రికార్డులను, కేసుల పరిష్కార విధానంపై ఆరా తీశారు. అనంతరం ఆయనవిలేకరులతోమాట్లాడుతూసర్కిల్‌పరిధిలోమారుమూల గ్రామాలలో కోడిపందాలు,జూదాలనిర్వహణ,నాటుసారా తయారీ, కర్ణాటక అక్రమమద్యం అమ్మకాలపైనిషేధంఉందన్నారు. ఎక్కడైనా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిస్తేకఠినచర్యలుతప్పవని హెచ్చరించారు. మైనర్లతో వాహనాలు నడిపిన వారిపై చర్యలు తప్పవని,వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని, హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాద కరమని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, అతివేగం ప్రాణాంతకమని వాహన చోదకులకు సూచనలు చేశారు. రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకపోతే జరిమానాతోపాటుకేసులునమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐలు వెంకట్టేశులు ,గోపాల్ రెడ్డి, ఎస్సైలు నరసింహుడు, ఉమా మహేశ్వర్ రెడ్డి, పరమేష్ నాయక్, వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు

## సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ సర్వీసెస్ , ప్రభుత్వ ఉద్యోగాలపై కెరీర్ గైడెన్స్ కార్యక్రమం

**రామాపురం, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో గురువారం నాడు ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థుల కోసం సివిల్ సర్వీసెస్ మరియు ప్రభుత్వ ఉద్యోగాలపై కెరీర్ గైడెన్స్ కార్యక్రమంను విజయవంతంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యూఢిల్లీకి చెందిన ఏసీపీ . అచిత్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, విద్యార్థి దశ నుంచే దృఢమైన కెరీర్ పునాదులు వేయడం ఎంత ముఖ్యమో వివరించారు. కాలం, శక్తి విలువలను గుర్తించి, అనవసరమైన వినోదాలు మరియు ప్రతికూల ఆలోచనల వైపు దారి మళ్లకుండా లక్ష్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు పాజిటివ్ దృక్పథం, క్రమశిక్షణ, ఏకాగ్రతతో పాటు దృఢ సంకల్పం ఆత్మవిశ్వాసంతో నిరంతరంగా




శ్రమిస్తే విజయం తప్పక సాధ్యమ వుతుందని ఆయన ప్రోత్సహించారు. సివిల్ సర్వీసెస్‌తో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలను కూడా మంచి కెరీర్ అవకాశాలుగాపరిశీలించా లని, అదే సమయంలో సాఫ్ట్‌వేర్ రంగానికి అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధిచేసుకుంటూ బహుళ కెరీర్ అవకాశాలను తెరిచి ఉంచుకోవా లని సూచించారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లా డుతూ కళాశాలలో విద్యార్థులకు మోటివేషన్, కమ్యూనికేషన్ స్కిల్ ,అర్థమెటిక్ మరియు రీజ నింగ్ అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణను కళా శాలలోని డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని సద్విని యోగం చేసుకుని ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుచుకునిఉన్నత స్థానాలు అందు కోవా లని సూచించారు. ప్రతివిద్యార్థిక్రమశిక్షణ, అంకిత భావంతో చదువుకుని లక్ష్యాన్ని చేరు కోవాలని కళాశాలలో నిర్వహిస్తున్న ప్రతి అవగా హనా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినివిద్యార్థులకుసూచించారు. కార్యక్రమంలో కళాశాలయాజమాన్యంరిసోర్స్ పర్సన్ ని ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. విద్యార్థులతోనిర్వహించినఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమంలోవిద్యార్థులుచురుకుగాపాల్గొని తమ సందేహాలనునివృత్తిచేసుకున్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ వివిధ విభాగాల హెచ్ఓడీలు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో పరారీలో ఉన్న ముద్దాయి అరెస్ట్



**కలికిరి మేజర్‌న్యూస్:** ఫోక్సోకేసులో అరెస్ట్ అయ్యిపరారీలో ఉన్న ముద్దాయిని పట్టుకొని అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఎమ్ ఆర్ కృష్ణమోహన్ తెలిపారు. కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ లో జనవరి 25న నమోదు కాబడిన ఫోక్సో కేసులోఅరెస్ట్అయిన తర్వాత పరారీలోవున్న "కలికిరి మండలం, పల్లవోలు గ్రామం,గడికిచెందినసయ్యద్‌జునైద్‌అహ్మద్ఒక మైనర్ పాపను ప్రేమిస్తున్నాను,పెళ్లిచేసుకుంటాను" అని మాయమాటలు చెప్పి, అత్యాచారం చేశాడని, ఆ పాప అమ్మ ఫిర్యాదు పై పోక్సో కేసు నమోదు కాగా, ఈ కేసు నమోదు అయినప్పటి నుంచి పోలీస్ లకు చిక్కకుండా, బెంగుళూరు, గోవా, ముంబై, ధార్వాడ్, అజ్మీర్ లలో తప్పించుకొని తిరుగుతూ ఉండగా, అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి ఆదేశాల మేరకు, రాయచోటి డి.ఎస్.పి .కృష్ణ మోహన్ పర్యవేక్షణలో, కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.రామచంద్రతో ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి గాలించి, ఈ కేసులో పరారీలో ఉన్న ముద్దాయి సయ్యద్ జునైద్ అహ్మద్ గురించి ఖచ్చితమైన సమాచారం మేరకు డిసెంబర్ 17 వ తేది, కలికిరి మండలం, కలికిరి – కలకడ రోడ్ లో ఉన్న అయోధ్య బస్సు స్టాప్ వద్ద సయ్యద్ జునైద్ అహ్మద్‌ను డిఎస్పి అరెస్ట్ చేసి, రిమాండ్ కోసం పీలేరు కోర్ట్‌లో హాజరు పరిచినట్లు ఆయన తెలిపినారు

## గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించండి

పోతుల సాయినాథ్



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలం అభివృద్ధి కార్యాలయాన్ని తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోతుల సాయినాథ్ సందర్శించారు. అనంతరం మండలంలోని గ్రామ పంచాయతీలలోనీటి సమస్యలు డ్రైనేజీ సమస్యలు మరియు రహదారి సమస్యలను ఎంపీడీవోదృష్టికితీసుకెళ్లారు. ఈసందర్భంగాసాయినాథ్ మాట్లాడుతూ ప్రజలకు సమస్యలు ఉన్నచోట తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే నూతన రహదారులునీటిసౌకర్యంఅందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములకలచెరువు మండలం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలుతో పాల్గొన్నారు.

## సైన్స్‌ఫేర్‌ను ప్రారంభించిన డిప్యూటీ డిఇఓనాగయ్య



**నందలూరు మేజర్ న్యూస్:** మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ( సైన్స్ ఫేర్ ) శాలను రాయచోటి డిప్యూటీ డిఇఓ నాగయ్య శుక్రవారం ప్రారంభించారు. నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలో మండలం లోని అన్ని పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు తమ తమ వైజ్ఞానికాంశాలను ప్రదర్శించారు. మొత్తంగా ఏడు విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను చాటుకున్నారు. విభాగానికి ఒకటి చొప్పున గెలుపొందిన వైజ్ఞానిక ప్రదర్శనలు శనివారం జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో ప్రదర్శింపబడతాయని డిప్యూటీ డిఇఓ నాగయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అనంతకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ, అన్ని పాఠశాలల సైన్సు, గణిత ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు. నందలూరు జూనియర్ కళాశాల అధ్యాపకులురామ్మోహన్‌రెడ్డి,సురేష్, సమతలు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

## ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి

పీడి నాగేశ్వరరావు

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లెలో గురువారం డిఆర్డిఏ, పీడి నాగేశ్వరరావు కురబలకోట, పెద్దమండెం మండలాల సంఘమిత్రల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలు రుణ సౌకర్యం పొంది ఆర్థిక అభివృద్ధి సాధనకు సంఘమిత్రలు కేంద్ర బిందువులుగానిలవాలనిపిలుపునిచ్చారు. నేడుమహిళాసంఘాలు అన్ని రంగాలుగా అభివృద్ధి బాట పట్టడానికి పునాదులు మీరేనని భవిష్యత్తులో మీ కృషి పట్టుదలతోమరింతఅభివృద్ధికిదశదిశగామీరేఅండగా నిలవాలని సూచించారు. ప్రభుత్వఅభివృద్ధిపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మహిళా సంఘాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా, సామాజికంగా పురోగతిసాధించిప్రతికుటుంబంప్రభుత్వంఆశించిన స్వర్ణాంధ్రకు నిలువుటద్దంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు గంగాధర్, డైరీ ఏపిఎంసుజాత,శ్రీనివాసులు,నరసింహులు సీసీలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, భాష మూడు మండలాల సంఘమిత్రలు తదితరులు పాల్గొన్నారు.



## 19న టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దర్బార్

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం రాఘవ రాజు పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని టిడీపీ ఇంచార్జీ, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి నిర్వహించనున్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలకు పరిష్కారం కోసం కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాము. శుక్రవారం



ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రైల్వే కోడూరు రాఘవరాజుపురం టిడిపి ఆఫీస్ వద్ద రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి ప్రజలను స్వయంగాకలుసుకునివారివిన్నపాలను స్వీకరిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ సమస్యలను ప్రత్యక్షంగా తెలియజేయవలసిందిగా కోరారు. అనంతరం ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 3:30 గంటలకు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఓబులవారిపల్లి మండల టీడీపి నాయకులతో కార్యకర్తలతో ప్రత్యేక మీటింగ్ జరుగును. కావున ఓబులవారిపల్లి మండల నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరుతున్నాం. కావున నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారు హాజరు కావలసిందిగా కోరారు.

# తెలుగుదేశం పార్టీ మైనారిటీ మహిళా నాయకురాలి కృషిని విస్మరిస్తుందా?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాజకీయాల్లో ముస్లిం మహిళల పాత్ర చాలా అరుదుగా కనిపించే ఈ రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన మైనారిటీ యువ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం తన నిబద్ధతతో అహర్నిశల కష్టంతో తెలుగుదేశం పార్టీకి ఒక బలమైన ఆధారం అయ్యారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న ప్రతికూల కాలంలోనూ తన వ్యక్తిగత జీవితం కుటుంబాన్ని పక్కన పెట్టి పార్టీ బలానికి అండగా నిలిచిన ఆమె కృషి ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.దుద్యాల అనిత దీప్తి రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అస్పిరెంట్‌గా ఉన్న సమయంలో సయ్యద్ మెహతాజ్ బేగం ఆమెతోపాటు ప్రతి ఊరు ప్రతి వాడ, ప్రతి పల్లె, ప్రతి గడప తిరిగి ప్రచారం చేశారు. ఆ కాలంలో ఇన్చార్జిగా ఉన్న కస్తూరి విశ్వనాధ నాయుడు ఆధ్వర్యంలో ప్రతి ర్యాలీ, ప్రతి నిరసన, ప్రతి దీక్షలో పాల్గొని పార్టీకి అంకిత భావంతో సేవ చేశారు.తర్వాత పార్టీ రాజకీయ సమీకరణాల కారణంగా ఇన్చార్జి బాధ్యతలు ముక్కా రూపానంద రెడ్డికి అప్పగించగా ఆయన బలపరిచిన అరవ శ్రీధర్ కు గెలుపే లక్ష్యంగా నిశ్చయించుకుని, ప్రతి ఇంటి వద్దకు చేరుకుని, ప్రతి వీధిలో తిరిగి ఓట్లు అభ్యర్థించిన ఆమె పట్టుదల అందరినీ ఆకట్టుకుంది. వైసీపీ ప్రభుత్వం పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టినా బెదిరింపులు చేసినా భయభ్రాంతులకు గురి చేసినా ఏ సమయంలోనూ సయ్యద్ మెహతాజ్ బేగం వెనుకడుగు వేయలేదు. భయాన్ని అధిగమించి నిస్వార్థంగా టిడిపి కోసం పనిచేయడం ద్వారా సహచర కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచారు.ప్రత్యేకంగా నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసిన రోజుల్లో ఆమె నిరవధిక నిరాహార దీక్షల్లో ప్రతిరోజూ పాల్గొని పార్టీ బలాన్ని పెంచడంలో చురుకైన పాత్ర పోషించారు. ప్రతిపక్షంలో టిడిపి చేపట్టిన కీలక కార్యక్రమాలు

టిడిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నిర్వహించిన అన్ని ప్రధాన ఉద్యమాలలో నిరసనలు, అవగాహన కార్యక్రమాల్లోనూ సయ్యద్ మెహతాజ్ బేగం ముందంజలో ఉన్నారు.ముఖ్యంగా ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి ఉద్యమం,బాదుడే బాదుడు కార్యక్రమం,స్త్రీ శక్తి సమావేశాలు,బాబు షూరిటీ , భవిష్యత్తుకు గ్యారెంటీ యాత్రలు,రైతుల సమస్యలపై నిరసనలు,నిరుద్యోగ యువత కోసం ఉద్యమాలు ,మైనారిటీల హక్కుల పరిరక్షణ డిమాండ్లు,మహిళల భద్రత, గౌరవం కోసం పోరాటాలు, నిరవధిక నిరాహార దీక్షలు, ఆందోళనలు.ఇలా ప్రతి కార్యక్రమంలోనూ మెహతాజ్ బేగం చురుకుగా పాల్గొని అటు ప్రజాక్షేత్రంలో ఇటు సోషల్ మీడియా వేదికలోనూ పార్టీ గళాన్ని ప్రజలకు చేరవేశారు. క్రమంగా బూత్ నెంబర్ 84 ఇన్చార్జిగా ఆపై రాజంపేట పార్లమెంట్ మైనారిటీ కార్యదర్శిగా తరువాత రాష్ట్ర మైనారిటీ కార్యదర్శిగా ఎదిగిన ఆమె ప్రయాణం ఒక సాధారణ కార్యకర్త పట్టుదలతో రాష్ట్రస్థాయి నాయకురాలిగా ఎదగగలదని చూపిస్తుంది.తన ముస్లిం సమాజం తరపున గొంతు వినిపిస్తూ టిడిపి సిద్ధాంతాలను ఆ సమాజంలోకి తీసుకెళ్లిన ఆమె ముస్లిం ఓట్లు వైసీపీ నుండి టిడిపి వైపు మరల్చడంలో కీలక పాత్ర పోషించారు.అయితే అటువంటి అహర్నిశల కష్టానికి గుర్తింపు ఇవ్వకుండా నామినేటెడ్ పదవుల్లో చోటు కల్పించడంలో పార్టీ అధిష్ఠానం చూపుతున్న అలసత్వం, ముస్లిం సమాజంలోనూ నియోజకవర్గనాయకుల మధ్యనూ తీవ్ర అసంతృప్తి రేకెత్తిస్తోంది.కష్టపడి పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు రాకపోతే భవిష్యత్తులో కార్యకర్తలకు పార్టీ మీద నమ్మకం తగ్గిపోతుంది అని విశ్లేషకులు వాదన. నియోజకవర్గ నాయ కులు, ముస్లిం సమాజం, మీడియా ప్రముఖులు ఏకకంఠంతో సయ్యద్‌మెహతాజ్ బేగం నామినేటెడ్ పదవులకు సరైన అభ్యర్థి అని ప్రకటిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని తూ చా తప్పకుండా ప్రజల్లోకి తీసుకెళ్లిన నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం. ప్రభుత్వ విధానాలు సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా ప్రజల గుండెల్లోకి చేరాలనే తపనతో అహర్నిశలు శ్రమించిన ఆమె సేవలు ప్రశంసనీయం.ప్రభుత్వం అమలు చేసిన ప్రతి హామీని సోషల్ మీడియా ద్వారా మాత్రమే కాకుండా నేరుగా ప్రజాక్షేత్రంలో ప్రజల మధ్యకు తీసుకెళ్లడంలో ఆమె కీలక పాత్ర



పోషించారు. ఇది మంచి ప్రభుత్వం సూపరీ పాలనకు తొలి అడుగు అనే నమ్మకాన్ని ప్రజల్లో బలంగా నాటడంలో సయ్యద్ మెహతాజ్ బేగం ముందువరుసలో నిలిచారు.ప్రత్యేకంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల అమలు పెన్షన్ల పెంపు వంటి అంశాలను అర్హులైన లబ్ధిదారుల వరకు చేరేలా అవగాహన కల్పించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు ప్రభుత్వంపై నమ్మకం పెంచుకునేలా ఆమె చేసిన కృషి మరువలేనిది.అలాగే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె కీలక పాత్ర వహించారు. సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేసిన ముఖ్య కార్యక్రమాల్లో మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడే పథకాలు మహిళలకు రవాణా సౌకర్యాలు కల్పించే కార్యక్రమాలు, రైతులకు భరోసా కల్పించే సహాయ పథకాలు,పేదలకు సంక్షేమం అందించే పథకాలు నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించే చర్యలు,సామాజిక భద్రతను బలోపేతం చేసే కార్యక్రమాలు.ఈ అన్ని కార్యక్రమాలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పిస్తూ ప్రభుత్వంపై విశ్వాసం పెరిగేలా సయ్యద్ మెహతాజ్ బేగం నిరంతరం కృషి చేశారు. తెలుగుదేశం పార్టీ కోసం ఆమె చేసిన సేవలు త్యాగాలు అపారమైనవి. పార్టీ కార్యక్రమాలను ఇంటింటికీ చేరవేసినప్పటికీ, ఇప్పటివరకు ఆమెకు తగిన గుర్తింపు దక్కలేదన్న భావన పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. నిజాయితీ, నిబద్ధత, పార్టీ పట్ల అపారమైన అంకితభావంతో పనిచేసిన సయ్యద్ మెహతాజ్ బేగం ని తెలుగుదేశం పార్టీ గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి నాయకులను ప్రోత్సహించడమే పార్టీ బలాన్ని మరింత పెంచుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పిపిపి విధానంతో ప్రజలకు లాభం కంటే నష్టమే ఎక్కువ

– మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలోకి మార్చొద్దు – సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు డిమాండ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలోకి మార్చడాన్ని వ్యతిరేకిస్తు సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక అరోగ్యవరం వద్ద ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను గత ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చింది,చాల కళాశాలలు సగానికిపైగా పూర్తి కావడం జరిగిందన్నారు.ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 107,108 జీఓలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం,ఈ జీఓలను యధావిదంగా కొనసాగిస్తూ,ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి జీఓ నెంబర్ 590 తీసుకొచ్చారన్నారు.పిపిపి విధానంతో మెడికల్ కళాశాలలు అభివృద్ధి చెందుతుందని,రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులు ప్రచారం చేస్తున్నారని,నిజంగా పిపిపి విధానంతో అభివృద్ధి చెందితే,ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు పిపిపి విధానంలో నడుస్తున్నాయని, డయాలసిస్ కేంద్రాలుగా కిడ్నీ వ్యాపారం ప్రారంభం అయిందని,కాకినాడ పోర్ట్ లో మాదకద్రవ్యలు,రేషన్ బియ్యంఅక్రమ రవాణా జరుగుతుందని స్వయాన ఈ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కాకినాడ పోర్టును సీజ్ చేయండి,అక్రమ రవాణాలు జరుగుతున్నాయని చెప్పినప్పటికీ ఈరోజుటి కూడా పోర్టుపైన ఏమాత్రం చర్యలు తీసుకోలేదని,ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న నాయకుడే కార్పొరేట్ వర్గాన్ని ఏమి చేసుకోలేని పరిస్థితిలో ఉన్నప్పుడు సామాన్యులకు ఏ విధంగా



న్యాయంజరుగుతుందని,పిపిపివిధానంతో ఏవిధంగా అభివృద్ధి జరగదని,పిపిపి విధానంతో అవినీతి జరుగుతుందే తప్ప అభివృద్ధి జరగదన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడాలని జీవో నెంబర్ 107,108 రద్దు చేయాలని,పిపిపి విధానంలో మార్చడానికి తీసుకొచ్చిన జీవో నెంబర్ 590 వెంటనేరద్దుచేసి,మెడికల్‌కళాశాలలనుప్రభుత్వం ఆధీనంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్,సిపిఐ జిల్లా కార్యదర్శి మహేష్, సహాయ కార్యదర్శి టి.కృష్ణప్ప,కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి,సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ,సాంబశివ,జ్యోతి చిన్నయ్య,టిఎల్ వెంకటేష్,నియోజకవర్గ కార్యదర్శి మురళి,మండల కార్యదర్శులు నరేష్,మోహన్ రెడ్డి,రెడ్డి శేఖర్,మాధవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కే.బాషా తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు గంగ తాగునీటి పైప్ లైన్ పనులు ప్రారంభం



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం శాశ్వత రక్షిత తాగునీటి సౌకర్యం కోసం వాటర్ గ్రిడ్ పథకంలో తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా చేపడుతున్న పైపులైన్ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా డి వాటర్ గ్రిడ్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలతో తంబళ్లపల్లె నుండి ఈ పైప్ లైన్ పనులు శరవేగంగా జరగడానికి పనులు ప్రారంభించినట్లు కాంట్రాక్టర్ దుశ్యత్ తెలిపారు. తెలుగు గంగ నుండి తంబళ్లపల్లె, పీలేరు నియోజకవర్గాలతో పాటు వెలిగల్లు ప్రాజెక్టు నుండి రాయచోటి నియోజకవర్గం వర్గానికి మొత్తం 3200 కోట్లు తో పనులు ప్రారంభమైనట్లు అధికార యంత్రాంగం తెలిపింది. ఈ వాటర్ గ్రిడ్ రక్షిత తాగునీటి పథకం పూర్తి అయితే భవిష్యత్తులో ప్రతి గడపలో తాగునీటి సమస్య పరిష్కారం కాగలదని స్థానిక టిడిపి నేతలు తెలిపారు.

## సమస్యలను పరిష్కరించడమే ధ్యేయం

మండల తెదేపా అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలంలో ప్రతి గ్రామ పంచాయతీ పరిశుభ్రంగా ఉంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు కోరారు. ఈ సందర్భంగా సుండుపల్లి గ్రామంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద రోడ్డుపై మురికి నీరు నిలువ ఉండడం వలన పాదరక్ష క దారులు, వాహనదారులు రాకపోకలకు సమస్యగాఉందని మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు దృష్టికి రాగానే వారి సొంత నిధులతో నీరు ఉండకుండా శుభ్రం చేయించి కొన్ని సంవత్సరాలుగా ఉన్న సమస్యను పరిష్కరించారు. పంచాయితీ అధికారులకుతెలియజేస్తూపరిశుభ్రతకుప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## రోజురోజుకు పెరుగుతున్న రాజంపేట జిల్లా పై ఒత్తిడి

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు, రాజంపేట జిల్లా సాదనే మా లక్ష్యమని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ అన్నారు రైల్వేకోడూరు పట్టణంలో జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారుఅనంతరంపట్టణంలోనిపలుపాఠశాలలకు చెందిన విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు ఈ సందఠంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి జిల్లాను రాజంపేట జిల్లా కేంద్రం చేసి రైల్వే కోడూరు కు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు దాదాపు పది రోజుల నుండి రిలే నిరాహార దీక్షలను చేస్తున్నామని ప్రజల మనోభావాలు దెబ్బతిన్నకుండా రాజంపేట ను జిల్లా కేంద్రం చేయాలని వారు కోరారు రాయచోటి వద్దు రాజంపేట ముద్దుఅంటూ భారీగా నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, మొహతాజ్ బేగం, క్లస్టర్ ఇన్చార్జి పఠాన్ మౌలా, రామకృష్ణ, శిరిడి సాయి కళాశాల ప్రిన్సిపాల్ చంగల్ రాజు, సిల్వర్ బెల్స్‌పాఠశాలఅధినేతఎంవికుమార్, విక్టరీ పాఠశాల అధినేత నరసింహారెడ్డి, ధరణి పాఠశాల అధినేత, బిజెపి నాయకులు వాక్చర్ల సుబ్బారావు, శ్రీనివాసులు,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొని నిరసన తెలియజేశారు.



# కానిస్టేబుల్ కొలువు సాధించిన ఎమ్మార్పీఎస్ నాయకుడి కుమార్తె

– జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మాదిగ ఆధ్వర్యంలో ఘనసన్మానం



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** మాదిగల ఆరాధ్య దైవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఇంచార్జి కోట డేనియాల్ మాదిగ సూచనలు మేరకు గురువారం ఎమ్మార్పిఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై.రవీంద్ర (రవి) మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము వెంకటేశ్వర్లు (చిన్న) మాదిగ మరియు మండల,నియోజకవర్గం నాయకులు హాజరై మదనపల్లి నియోజకవర్గం,నిమ్మనపల్లె మండలం ,పెద్దమాదిగపల్లి గ్రామానికి చెందిన ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాసులు,సుజాతమ్మ దంపతుల పెద్ద కుమార్తె కొమ్ము శిరీష పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన నేపథ్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగల పెద్దదిక్కు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్ల ఉద్యమంలో ఎన్నో కష్టాలు,దీక్షలు, అవమానాలు,విమర్శలు,జైలు జీవితాలు తర్వాత ఆగస్టు 1న వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు.వర్గీకరణ జరిగిన తర్వాత డిఎస్సి రిక్రూట్మెంట్, పోలీసు రిక్రూట్మెంట్ ఫలితాలను వర్గీకరణ పూర్తిస్థాయిలో బిల్లు పెట్టిన తర్వాతనే విడుదల చేయమని కూటమీ ప్రభుత్వానికి సూచించడం జరిగిందన్నారు.అదేవిధంగా వర్గీకరణ సాధించిన తర్వాత ఈ ఫలితాలను విడుదల చేశారని,ఇప్పుడు మాదిగ జాతి ఉద్యోగ రంగంలో ఒక్క అడుగు ముందుకు వేయడానికి అవకాశం దొరికిందన్నారు.అదేవిధంగా వారి తల్లిదండ్రులు కష్టం, నమ్మకం, ఎన్నో సమస్యల మధ్య చదివించే వారికి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా కొమ్ము శిరీష కూడా తల్లిదండ్రుల కష్టాన్ని,నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా కష్టపడి ఉద్యోగం సాధించిందని కొనియాడారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితం వర్గీకరణ వల్లే నా కుమార్తెకు ఉద్యోగం రావడం చాలా సంతోషకరమని,మున్ముందు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మరింత సమిష్టిగా పాల్గొంటానని అందర్నీ ఏకం చేసుకుని జాతి అభివృద్ధి కొరకు కృష్ణమాదిగ పోరాటంలో భాగస్తుడినిఅవుతాననిఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి ఎం.ఎస్.పి రూరల్ ఇంచార్జి శ్రీరాములు మాదిగ,సీనియర్ నాయకులు పట్టుగుళ్ల రమణ మాదిగ, నాగ మాదిగ,రూరల్ ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్ మాదిగ,శేఖర మాదిగ, రామసముద్రం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గంగాధర్ మాదిగ,ఎం.ఎస్.పి ఇంచార్జి కొండప్ప మాదిగ,శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, వాసు,మరియు పెద్దమాదిగపల్లి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఎం ఆధ్వర్యంలో విబి - జిఆర్ఎమ్ జి బిల్లు ప్రతులు దగ్ధం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు నిరసనగా విబి–జి ఆర్ఎమ్ జి బిల్లు ప్రతులను వ్యవసాయ కార్మిక,రైతు సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు.మదనపల్లె పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న వికసిత్ భారత్ %–% గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (విబి – జి ఆర్ఎమ్ జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి రాంరాం పలకనున్నారని పేర్కొన్నారు.పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారని తెలిపారు.ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్‌ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు.గ్రామీణ కూలీలకు మోడీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని పక్కదారి పట్టించేందుకు ఈ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించారని తెలిపారు.పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకేనని, ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని పేర్కొన్నారు.మరోవైపు 10 నుండి 40శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారని,ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారని విమర్శించారు.వ్యవసాయ పనుల పేరుతో 60 రోజుల ఉపాధిని సస్పెండ్ చేసి ఈ పథకాన్ని రైతులకు పోటీగా మారుస్తోందని పేర్కొన్నారు.ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారని తెలిపారు.మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేల కోట్లు అదనపు భారం పడనుందని,ఇప్పటికే లక్షల కోట్లు అప్పుల్లో వున్న రాష్ట్రం ఈ అదనపు భారాన్ని ఎలా భరించగలదని ప్రశ్నించారు.మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం,జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ,నారాయణ,కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బి.రమేష్ బాబు,మంజునాథ్,రమణ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## గిరీష్ నల్లగుట్లకు శ్రీ జనమంచి గౌరీశంకర్ యువ పురస్కార్

– శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు



**మదనపల్లి రూరల్,మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 44వ రాష్ట్ర మహాసభలు ఒంగోలు నగరంలో డిసెంబర్ 19,20,21 తేదీల్లో ఘనంగా జరుగనున్నాయి.ఈ మహాసభలలో భాగంగా సామాజిక సేవలో విశిష్ట సేవలు అందించిన యువతను ప్రోత్సహించేందుకు ప్రతిష్టాత్మకంగా అందించే శ్రీ జనమంచి గౌరీ శంకర్ యువ పురస్కార్ – 2025ను మదనపల్లికి చెందిన గిరీష్ నల్లగుట్లకు ప్రదానం చేయనున్నారు.డిసెంబర్ 21వ తేదీ,ఉదయం 11 గంటలకు ఒంగోలు వేదికగా జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును అందజేయనున్నారు. గిరీష్ నల్లగుట్ల ప్రస్తుతం వెల్ విషర్ ట్రస్ట్,మదనపల్లి సంస్థకు అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.సమాజ హితం కోసం నిరంతరం సేవలందిస్తున్న గిరీష్ నల్లగుట్ల ఇప్పటివరకు అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించి వందలాది మందికి ప్రాణదానం చేసే అవకాశాన్ని కల్పించారు.అదేవిధంగా పేదలు,నిరుపేదల కోసం పలు అన్నదాన కార్యక్రమాలు,సేవా కార్యక్రమాలు చేపట్టిప్రజలమన్ననలుపొందారు.యువతను సామాజిక సేవల వైపు ప్రోత్సహిస్తూ,మానవతా విలువలనుచాటేవిధంగాఆయన చేసిన కృషికి గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించిందని నిర్వాహకులుతెలిపారు.సేవాభావంతోముందుకు సాగుతున్నయువతకుగిరీష్‌నల్లగుట్ల ఆదర్శంగా నిలుస్తున్నారని,ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు.

## జిల్లా టిడిపి అధ్యక్ష పదవికి సుగవాసి ప్రసాద్ బాబు సరైనోడు

– టిడిపి యువనాయకుడు పసుపులేటి వరప్రసాద్ కితాబు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబుని పార్టీ అధిష్టానం నియమించిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో గురువారం ఆయనను మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి యువ నాయకుడు,శ్రీ యోగభోగేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ పసుపులేటి వరప్రసాద్ రాయచోటిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఇం దులో భాగంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడు తూ తెలుగు దేశం పార్టీ బలోపేతానికి ప్రసాద్ బాబు ఎంతో కృషి చేశారని,2024 ఎన్నికల్లో పార్టీ విజయం కోసం క్రియాశీలక పాత్ర పోషించారని కొనియాడారు.ఆయన సమర్థతను గుర్తించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజ ంపేట పార్లమెంట్ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం శుభసూచికమన్నారు.అందరినీ కలుపుకునిపోయే మనస్తత్వం కలిగిన సుగవాసి ప్రసాద్ బాబు ఈ పదవికి సరైనోడన్నారు.తన తండ్రి సువాసి పాలకొండ రాయుడు అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసేవకు పునరంకితమవుతున్నారన్నారు.ఆయన సారథ్యంలో రాజంపేట పార్లమెంటు పరిధి లో పార్టీ తిరుగులేని శక్తిగా తయారవుతుం దనడంలో ఎటువంటి సందేహం లేదని వరప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.

## కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడానికే పిపిపి విధానం

– కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ ఆరోపణలు – ప్రైవేటీకరణ విధానాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని హితవు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టాడానికే మెడికల్ కాలేజీలు సిఎం చంద్రబాబునాయుడు ప్రయివేటు సంస్థలకు అప్పగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు గుప్పించారు. మదనపల్లె మెడికల్ కాలేజీ వద్ద కాంగ్రెస్, సిపిఐ,ప్రజా సంఘాల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజీలపై వైసిపి ప్రభుత్వ తీరుపై విమర్శలు చేసి ఇప్పుడు అదే విధానం అమలు చేయడం అప్పుడు తప్పు ఇప్పుడు ఒప్పయిందా అని ప్రశ్నించారు.పలుమార్లు తమ ప్రభుత్వం వస్తే ప్రయివేటు విధానం వుండదని చెప్పి ఇప్పుడు పిపిపి విధానాన్ని అమలు చేయడానికి ఎలా ముందుకు వస్తారని ప్రశ్నించారు.బిజెపి



మోచేతి నీళ్లు తాగుతూ వారు చెప్పినట్లు చేస్తున్నారని ఆరోపణలు చేశారు.ఆదాని రాష్ట్రానికి వస్తే ప్రజాపాలన గాలికి వదిలేసి గెస్ట్ హౌసులలో పెట్టి ఎది అప్పగించాలో చర్చల్లో మునిగిపోయారని విమర్శలు గుప్పించారు.వైద్య కళాశాలలను పిపిపి విధానంలో అమలు చేస్తే కార్పొరేట్ శక్తులకు లాభం చేకూరుతుంది తప్ప,పేదలకు కాదని అన్నారు.వెంటానే పిపిపి విధానం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.విద్య,వైద్యం ప్రభుత్వ ఆధీనంలో కొనసాగితేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.పేదల ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని లేకుండా పిపిపి విధానం అమలు చేస్తే పేద వైద్య విద్యార్థులకు,రోగులకు మంచి,మేలు జరగదని వివరించారు.పిపిపి విధానంపై తెచ్చిన జివో నెం.590 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పబ్లిక్ – ప్రైవేట్ – పార్టనర్షిప్‌పేరుతో కార్పొరేట్ శక్తు లకు అప్పనంగా అప్పగించే ప్రక్రియను పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్రం లోని పేద,సామాన్య, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు మేలుచేకూర్చేలా 10 నూతన మెడికల్ కాలేజీలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోనే నిర్మించి, నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎస్.కె.బాషా,మైనారిటీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ మహబూబ్ పీర్,శరత్ కుమార్ రెడ్డి,భానుప్రకాష్‌రెడ్డి,పెద్ద సంఖ్యలో కాంగ్రెస్,సిపిఐ ,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలి....అనుకున్నది సాధించాలి

– విజ్ఞాన శాస్త్రం అంటే సత్యాల కుప్ప – సమాజ పురోభివృద్ధికి విజ్ఞాన శాస్త్రం కీలకమైనది-ప్రధానోపాధ్యాయులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేల్ మండల విద్యాశాఖ అధికారుల కాజా మొహిద్దీన్ మరియు ఈశ్వరయ్య ల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చిట్వేల్ వేదికగా మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న చిన్నారి విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ఆలోచనలు వెలికి తీసేందుకు ,రాష్ట్ర విద్యాశాఖ ప్రతి సంవత్సరం ఈ వైజ్ఞానిక ప్రదర్శనా పోటీలు నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా నిన్నటి దినమున పాఠశాల స్థాయిలో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినటువంటి సైన్స్ ఎగ్జిబిట్లు మరియు ప్రాజెక్టులు నేడు మండల స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది.చిట్వేల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన పోల్లోపల్లి ,కె.కందులవారి పల్లి, వెంకటరాజు పల్లి,నాగవరం, కస్తూరిబా బాలికల విద్యాలయం చిట్వేలి పాఠశాలల విద్యార్థులు వారి యొక్క గైడ్ టీచర్ తోపాటుహాజరుకావడంజరిగింది.ఈసందర్భంగామండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ, సమాజంలో మన చుట్టూ ఉన్న సమస్యలకు విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి దానికి సైన్స్ పరంగా పరిష్కారం కనుక్కోవడం ద్వారా భవిష్యత్తులో శాస్త్రవేత్తగా ఎదిగేలా చేస్తుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు మాట్లాడుతూ,మన దేశ పురోభివృద్ధి విజ్ఞాన శాస్త్రం పై ఆధారపడి ఉంటుందని, నేటి బాలలే భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని, విజ్ఞాన శాస్త్రం అంటే సత్యాలకుప్ప అని అన్నారు.పాఠశాల అడాప్షన్ ఆఫీసర్ సుధాకర్ (చిట్వేల్ అగ్రికల్చర్ ఆఫీసర్) మాట్లాడుతూ నిశిత పరిశీలన ద్వారానే విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుతుందని అన్నారు.ఈ ప్రదర్శనలో మొత్తం ఇతివృత్తాలు మరియు ఒక టీచర్ ఎగ్జిబిట్ లను ప్రదర్శించడం జరిగింది. అందులో జిల్లాస్థాయికి ఎంపికైన సైన్స్ ప్రదర్శితాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ నుంచి గ్రీన్ ఎనర్జీ ఇతివృత్తంలో దివ్యశ్రీ ,సుస్మిత సోలార్ బైసికల్ ప్రాజెక్టు, ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగంలో సి.యశ్వంత్, సి.కుమార్ రాజు రూపొందించిన ఫైర్ డిటెక్షన్ అలారం, రిక్రియేషనల్ మ్యాథమెటికల్ మోడలింగ్ విభాగంలో ఏ. కార్తిక్ రూపొందించిన హైడ్రో వాటర్ రాకెట్, హెల్త్ అండ్ హైజిన్ విభాగంలో సి సునీత, జి .రుకయ రూపొందించిన బ్యాంబో పల్ప్ బైగ్రీడబుల్ సానిటరీ పాడ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోల్లోపల్లి నుంచి సస్టైనబుల్ అగ్రికల్చర్ విభాగంలో ఎస్ .వైష్ణవి, ఆర్. కీర్తన రూపొందించిన యూస్ ఆఫ్ బయో పెస్టిసైడ్స్, వేస్ట్ మేనేజ్మెంట్ విభాగంలో పి. ప్రణీత ,ఎం.వీరేష్ రూపొందించిన వాటర్ పొల్యూషన్ ప్రాజెక్ట్, అలాగే కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నుంచి వాటర్ మేనేజ్మెంట్ అండ్‌కన్జర్వేషన్‌ఇతివృత్తంలో కే.లావణ్యఎం.తేజరూపొందించిన వేస్ట్ మేనేజ్మెంట్ ఆల్టర్ నేటివ్ ప్లాస్టిక్స్ జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. అలాగే టీచర్ ఎగ్జిబిట్ విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ జీవశాస్త్ర ఉపాధ్యాయులు శివ నారాయణ రూపొందించిన సోలార్ బైసికిల్ ప్రాజెక్ట్ జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.జిల్లా స్థాయికి ఎంపికైన విద్యా ర్థులకు జానీ బుక్ షాప్ అధినేత జనార్ధన రావు ప్రోత్సాహక బహుమతులు అందివ్వడం జరిగింది.అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వారి గైడ్ టీచర్లను ఈ సందర్భంగా అభినందించడం జరిగింది. చివరగా ప్రోత్సా హకబహుమతులు అందించినజానీకిశాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుహాసిని సోఫియా, కళావతి, సునీత, హేమలత, శిరీష, శివరాం ప్రసాద్, కామాటం వెంకటేశ్వర్లు, చంద్రయ్య, సుభాన్ చంద్ర బోస్ మొదలగు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# సంక్షేమ పాలనలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

– 33వ వార్డు టిడిపి ఇంచార్జి రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) ప్రశంసలు

**మదనపల్లె,మేజర్ న్యూస్** : సంక్షేమ పాలనలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా దూసుకుపోతున్నారని 33వ వార్డు టిడిపి ఇంచార్జి రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) ప్రశంసించారు.గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 33వ వార్డులో ఇద్దరు లబ్ధిదారులకు స్థానిక టిడిపినాయకులతోకలిసిచెక్కులనుఅందజేశారు.ఇందులో భాగంగా కమలా మర్రి కృష్ణ నివాసానికి ఎమ్మెల్యే వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా కమలామర్రి కృష్ణ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని ప్రజలతో నిరంతరం మమేకమవుతున్న ఏకైక నాయకుడన్నారు.నియోజకవర్గ పరిధిలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు అందిస్తూ రాష్ట్రంలోని ఏ ప్రజాప్రతి నిధి చేయలేని సేవలను మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అందిస్తూ చరిత్ర సృష్టిస్తున్నారని కొనియాడారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వయానా ఎమ్మెల్యే తన సిబ్బందితో కలిసి బాధితుల ఇంటికెళ్లి చెక్కులను అందించే కార్యక్రమం చేపట్టడం అందరినీ ఆకర్షిస్తోందన్నారు. నియోజక వర్గంలో ఇప్పటి వరకు ఏ నాయకుడు చేయని విధంగా ప్రజల వద్దకు పాలన తీసుకెళ్తూ



ఎంతోమందికి ఆదర్శంగా నిలవడం ఎమ్మెల్యే జహా పనితీరుకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,వేణు గోపాల్,మోడెం సిద్ధప్ప,బొమ్మిశెట్టి పురుషోత్తం, రామిశెట్టి రెడ్డికేశవ,బండిపవన్‌కుమార్,రామిశెట్టిరెడ్డిశేఖర్,రామచంద్ర,నాగి రెడ్డి,సురేష్, గణేష్,ఉమాపతి,హరికృష్ణ,సి.రెడ్డి శేఖర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోపై వాక్సినేటర్‌కు శిక్షణ



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** రాయవరం పీహెచ్ సి నందు పల్స్ పోలియో పై వాక్సినేటర్ కు డాక్టర్ శేఖర్ రెడ్డి శిక్షణ ఇచ్చారు. వారు మాట్లాడుతు పోలియో చుక్కలు వేసుకోవడం వలన పోలియో నివారించవచ్చని. ఈ నెల 21.వ తేదీ అన్ని స్కూల్స్ మరియు అంగన్వాడీ సెంటర్ నందు పుట్టినబిడ్డ నుండి 5సంవత్సరాల లోపు పిల్లలకు వేస్తారని చెప్పారు. కావున అందరు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. రాయవరం పీహెచ్ సి పరిధి లో 0– 5సంవత్సరాలలోపు 1685 ఉన్నారని చెప్పారు. అనంతరం రాయ వరం వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రోగ్రాం నందు ఎంపీహెచ్ఈఓ వీర నారాయణ సి హెచ్ఓ లు, ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

# ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

– అధ్యక్షులుగా యు.శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శిగా ఎ.చలపతి

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) కార్యవర్గసమావేశంగురువారంబి.కొత్తకోట పట్టణంలో జరిగింది. ఇందులో భాగంగామండలనూతనకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మండల అధ్యక్షులుగాయు.శ్రీనివాసులుప్రధానకార్యదర్శిగా ఎ.చలపతి, కోశాధికారిగా ఎస్.గిరీష్ ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఏర్పడిన కార్యవర్గానికి యూటీఎఫ్ కార్యకర్తలందరూ శుభాకాంక్షలు తెలి పారు. అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాల ద్వారా నేడు 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ విధానాన్ని సాధించా మన్నారు. ఉపాధ్యాయుల అభ్యున్నతి,వారిసమస్యలపరిష్కారానికియుటిఎఫ్ఎల్లప్పుడూ ముందుంటుం దన్నారు.ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని వారు స్పష్టంచేశారు. యుటిఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అధ్యక్షులు. U. శ్రీనివాసులు



ప్రదానకార్యదర్శి A.

# రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాపరాజు

**రాజంపేట ,మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ప్రకటించాలని రాజంపేట జిల్లా కేంద్ర సాధన సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో –9– వరోజు"రిలే నిరాహారదీక్ష" దీక్షలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రతాపరాజు మరియు ఎస్ఎస్ పంత్ , తదితరులను దీక్ష విరమింప చేసిన జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు మరియు సమ్మెట శివప్రసాద్ జేఏసీ సభ్యులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

